


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 119 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 15 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






## రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం

# చిత్రీకరణ

### ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్

**హైదరాబాద్,జూలై14(సమయజ్యోతి):**

రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటు-ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.



## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా

# వైఫల్యాలు

ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు

వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం

పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి

**ఖమ్మం,జూలై14(సమయజ్యోతి):**

కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు.

మిగతా 6లో

## కాలంకాదు..కాంగ్రెస్

# కాటేస్తోంది

కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం

రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు

**హైదరాబాద్,జూలై14(సమయజ్యోతి):**



కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు.ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు.



# దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్

# సర్కార్ కృషి

: మంత్రి కొండ సురేఖ... పరిగి నియోజకవర్గంలో 8 ఆలయాలకు మొదటి విడతలో 1 కోటి 14.50 లక్షలు మంజూరు...ప్రజా ప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత కల్పిస్తుంది : పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి...పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవ కార్యక్రమం




**పరిగి (సమయజ్యోతి, ప్రతినిధి) జూలై 14**

దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కృషీ చేస్తుందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 8 ఆలయాలకు మొదటి విడతలో 1 కోటి 14.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు. పరిగి పట్టణంలో బోనాల పండుగను పురస్కరించుకొని కొండా సురేఖ, పరిగి





ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డిలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పరిగి పట్టణంలోని బహార్ పేట్ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి, బీసీ కాలనీలో రూ.5 లక్షలతో మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యేనిధులు రూ.5 లక్షలతో శ్రీ సీతారామాలయ కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖమాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధి కోసం దశలవారీగా కార్యాచరణ చేపడతామని, ఆలయాల సౌందర్య వృద్ధి,సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ప్రభుత్వం ఆధ్యాత్మికత ప్రాధాన్యతను విస్మరించి, ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. గ్రామాల్లోని అనేక ఆలయాలు నిర్వహణ లేకుండా నిర్లక్ష్యంగా మిగిలిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువైన ఆలయాలను అభివృద్ధి చేయడం మన బాధ్యత అని తెలిపారు. ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ..గతంలో దేవాలయాల పట్ల నిర్లక్ష్య ధోరణి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వం ఆదర్శంగా నిలిచి, గ్రామాల ఆధ్యాత్మిక వాతావరణాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తోందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఆలయాలు అభివృద్ధి చేయాలని సంకల్పించాం అని తెలిపారు.

### పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం

పరిగి పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డిలు స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి గారు అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు.సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ ఉపాధ్యక్షులు ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగడ్డ పల్లి గోపాల్, జరుపుల శ్రీనివాస్,చిన్న నర్సింలు, దండు అశోక్,అనెం ఆంజనేయులు,తౌరియా నాయక్, సర్వర్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, నస్కల్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి,అన్వర్, గణేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన లాకింగ్ సిస్టమ్

## బోయింగ్ నివేదికతో కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):**

ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడం వల్లే అహ్మదాబాద్ విమాన ప్రమాదం చోటు-చేసుకున్నట్లు- 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' డిజిసిఎ ప్రాథమిక నివేదికలో తేలిన విషయం తెలిసిందే. దీంతో బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్‌లపై చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే దేశీయ విమానయాన సంస్థలకు 'డీజీసీఏ' కీలక ఆదేశాలు జారీ చేసింది. తమవద్ద ఉన్న బోయింగ్ 787, 737 విమానాల్లో ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థలను తనిఖీ చేయాలని సూచించింది. అమెరికాకు చెందిన 'ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్' (ఎఫ్ఏఏ) జారీ చేసిన 'స్పెషల్ ఎయిర్‌వర్తినెస్ ఇన్‌ఫర్మేషన్ బులెటిన్స్' (ఎస్ఏఐబీ) ప్రకారం.. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ, దేశీయ విమానయాన సంస్థలు వారి విమానాల్లో తనిఖీలు ప్రారంభించినట్లు మా దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే.. బోయింగ్ 787, 737 విమానాల ఆపరేటర్లు ఈ నెల 21లోగా ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థల తనిఖీలు పూర్తి చేయాలి. అనంతరం సంబంధిత నివేదికలను డీజీసీఏకు సమర్పించాలి' అని డీజీసీఏ ఓ ఉత్తర్వులో తెలిపింది.భారత్‌కు చెందిన ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్

# అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

## సన్మాన సభలో కార్యకర్తలకు రామచంద్రరావు సూచన

**నల్లగొండ,జులై14(సమయజ్యోతి):**

తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలన్నారు. బిజెపి చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా చౌటు-ప్పల్‌కు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను ఎందుకు ఎన్నుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణయుగం తెస్తుంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మాత్రమే తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. గత భారాస ప్రభుత్వం అవినీతిమయమైంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని ఇబ్బందులు పెడుతోంది. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా భాజపా వైపు చూస్తున్నారని రామచందర్‌రావు అన్నారు.

# ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం ముఖ్యం

## విభేదాలను వివాదాలుగా మార్చకూడదు చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో జైశంకర్ భేటీ

**బీజింగ్,జులై14(సమయజ్యోతి):**

దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ చైనాకు సూచించారు. విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ-.. సంఘర్షణగా మారకూడదని జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయని తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి.



# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

## కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం



**న్యూఢిల్లీ,జూలై14(సమయజ్యోతి)**

:రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంబోధిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. మిగతా 6లో

# కలెక్టర్..వేములవాడలో కూల్చివేత పనుల పరిశీలన

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో నిర్మాణాల కూల్చివేత పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను అధికారులు సోమవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు నిర్మాణంతో భక్తులు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.



**గోశాలలో ఆకస్మిక తనిఖీ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాలలోని జీవాలు, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

**విద్యార్థులతో పాఠాలు చదివించి..**

తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## టూబిహెచ్కే లబ్ధిదారున్ని మార్చాలని చూస్తే ఊరుకోము

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం ముస్తాబాద్ లో నిరుపేద నాంతబాద్ బాలలక్ష్మికి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇంటిని తిరిగి వేరే వారికి ఇప్పించాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాన్ని చూస్తూ ఊరుకోమంటూ సోమవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొంపల్లి సురేంద్రరావు, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు కలిసి, తాసిల్దార్ సురేష్ కు, పంచాయతీ ఈఓ రమేష్ కు వినతి పత్రాలు అందజేశారు. ఆ ఇంట్లో నివాసం ఉంటున్న నాంతబాద్ బాలలక్ష్మి గత సంవత్సరం అనారోగ్యంతో చనిపోగా, మృతురాలి అవివాహిత కుమారుడు సంజీవ్ నివాసం ఉంటున్నాడు. ఆ ఇంటిని కాంగ్రెస్ నాయకులు వేరే వారికి ఇప్పించాలని ఒత్తిడి చేస్తున్నారని, దీన్ని తమ పార్టీ ఉపేక్షించబోదని పేర్కొన్నారు.



## డ్రంకెన్ అండ్ డ్రైవ్ నిందితుడికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో మెండోర గ్రామానికి చెందిన వేముల సాయిలు (40) కు ఆర్మూర్ కోర్టులో జడ్జి గట్టు గంగాధర్, రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లుగా సోమవారం బాల్కొండ ఎస్సై శైలేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేరడిగొండ ఎస్ఐ ను సన్మానించిన భారాస నాయకుల

**సమయజ్యోతి న్యూస్ జూలై 14 బజార్ హత్నూర్**

నేరడిగొండ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఇమ్రాన్ ను భారాస నాయకుడు సాబ్లే సంతోష్ సింగ్ భారాస నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఎస్ఐను శాలువతో సన్మానించి నాయకులను పరిచయం చేశారు. శాంతిభద్రతల విషయంలో తాము అన్నివిధాల సహాయ సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోరిగాం మాజీ సర్పంచ్ జాదవ్ పవన్, బుద్దికొండ మాజీ ఉప సర్పంచ్ రబడే జగదీష్, నేరడిగొండ మాజీ వార్డు సభ్యులు రాథోడ్ రాజశేఖర్, యువ నాయకులు బాక్రే లక్ష్మణ్, జాదవ్ పవన్ కళ్యాణ్, వడ్డెర సంఘ మండల అధ్యక్షులు బొంతుకుల శ్రీను, నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పురుషోత్తం, నాయకులు ఉడుగుల అభిలాష్, ప్రసాద్, బొదాస్ శంకర్, కుంచపు గోవింద్, రబడే ఓంకార్, మాలి సంతోష్, బాక్రే కృష్ణ, తగరె సునీల్, దండుగుల మల్లేష్, నారాయణ, ధరం సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.,

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా.**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్., తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపార



## ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టండి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 14.**

ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్ట అమలును తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే 55 శాతం పూర్తైనట్టు తెలిపారు. మిగిలిన భాగాన్ని తక్షణమే పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెండో దశ జ్వర సర్వే 34 శాతం పూర్తైనట్టు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్ష కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, ఎంపీడీవోలు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మండలాల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్ని శాఖల పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిర్మల్ జిల్లా సంరక్షణ గృహాల్లో ఉండే అనాథ పిల్లలకు ప్రత్యేక ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని, వీటి ద్వారా వారికి రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసలు పొందిన జిల్లా మహిళా సంఘాలను కలెక్టర్ అభినందించారు.



## నూతన పేరెంట్ కమిటీ సభ్యుల ఎన్నిక

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన పేరెంట్ కమిటీ సభ్యుల ఎంపిక జరిగింది. పేరెంట్ కమిటీ చైర్మన్ గా జి.పవన్ కుమార్, వైస్ చైర్మన్ గా ఎ.రఘుపతి, ప్రధాన కార్యదర్శి గా కె.రమేష్, సంయుక్త కార్యదర్శి గా ఎస్.యాదమ్మ, నిర్వహణ కార్యదర్శిగా పి.నర్సింలు, ట్రెజరీగా ఎ.దేవరాజు, సభ్యులుగా కె.నిషా, బి.మహేందర్, సిహెచ్.లతా, కె.శేఖర్, పి.ప్రభాకర్, బి.సరోజ, బి.విజయ్, ఎం.రాజు, సిహెచ్.శ్రీనివాస్,గౌరవ సలహాదారులుగా జి.రాజలింగం, కె.శేఖర్ లను ఎన్నికొన్నారు. రెండేళ్లుగా పాఠశాలకు సేవలు అందించిన మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.వెంకన్న తోపాటు కమిటీ సభ్యులను అభినందించి, సన్మానించారు. అందుబాటులో ఉండి, పాఠశాల అభివృద్ధికి తొడ్పాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించడానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.



## 16లోగా భౌతికశాస్త్రం జేఎల్ పోస్టు కోసం దరఖాస్తు చేయాలి



**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో భౌతికశాస్త్రం కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ పోస్ట్ కోసం ఈనెల 16లోగా దరఖాస్తు చేయాలని ప్రిన్సిపల్ చందన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 8500 204 771కు సంప్రదించాలి.

## అవధాని నితిన్ కు సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అష్టావధాని బానావత్ నితిన్ మాతృభాషా ఔన్నత్యాన్ని ప్రదర్శించారు. పద్య వైభవము గూర్చి ప్రసంగిస్తూ చక్కని నీతి పద్యాలాపనతో ఆకట్టుకున్నారు. అనంతరం అవధాని నితిన్ ను హెచ్ఎం శ్రీనివాస ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సారెడ్డి, భృగు మహర్షి, రామారెడ్డి, శ్రీనివాస్, రాజేందర్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్ధిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ

# విలక్షణ నటులు కోట శ్రీనివాస రావు



ఇటు విలన్,క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అటు సహాయనటుడుగా ఇలా ఏ తరహా పాత్రలో నైనా పరకాయ ప్రవేశం చేసే నైపుణ్యం గల బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు( 83) మరణం యావత్తు చలన చిత్ర పరిశ్రమకు తీరని లోటు విలన్ పాత్రలో నవరసాలు పండించడంలో తనకు తానే సాటి అయిన మేటి నటుడు కోట శ్రీనివాసరావుగారి కన్నుమూత తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ఓ తీరని లోటు!బహుముఖ ప్రజ్ఞా శాలి అనే మాటకు మరో పర్యాయపదం,ఇటు విలన్,క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా,అటు సహాయనటుడిగా దాదాపు 750 పైగా చిత్రాలలో నటించి తెలుగు సినిమా ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేయడమే కాదు,సినీ వినీలాకాశంలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి( 83) కన్నుమూత,మృతి తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరని లోటు.తెలుగుకళామతల్లికి ఆయన అందించిన ఎనలేని,విశిష్ట సేవలకు గాను 2015లో భారత ప్రభుత్వం నుంచి ఆయన ‘ పద్మశ్రీ ‘ వంటి అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు.అదేమాదిరి అయా సినిమాలలో అయన పోషించిన విభిన్న,వైవిద్య పాత్రలలో అయన చూపిన అమోఘ ప్రతిభకు గాను మరో తొమ్మిది నంది అవార్డులు సైతం హస్తగతం చేసుకున్న ఘన చరిత్ర ఈ మహానటుడు కోట శ్రీనివాసరావు గారిది.అంతేకాదు కోట శ్రీనివాసరావు రాజకీయ రంగంలో సైతం ప్రవేశించి 1999 నుండి 2004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గా తన అమూల్యమైన సేవలు అందించారు.ఇక 1978 లో ‘ ప్రాణం ఖరీదు ‘ సినిమా ద్వారా తెలుగు చలన పరిశ్రమలో ప్రవేశించిన ఆయన 2012 లో వచ్చిన ‘ కృష్ణం వందే జగద్గురం ‘ సినిమాలో పోషించిన పాత్రకు గాను సిమ అవార్డును సైతం కైవసం చేసుకున్నారు.ఇక తెలుగు చిత్రాలలో అయన పోషించిన పాత్రల విషయానికి వస్తే ప్రతిఘటన సినిమాలో ఆయన చూపిన విలనిజం నభూతో నభవిష్యత్ అని చెప్పవచ్చు.ఇక అహ నా పెళ్ళంటా సినిమాలో కోట వేసిన పిసినారి పాత్రలో అయన చూపిన మ్యానరిజం,హాస్యంతో కూడిన హావభావాలు అశేష తెలుగు సినిమా ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది అనే మాట సత్య దూరం కాదు.ఓక విధంగా చెప్పాలంటే విలన్ అంటే ఇంత క్రూరంగా, కర్కషంగా,కిరాతకుడిగా వుంటాడా అని అశేష తెలుగు సినిమా ప్రేక్షకులు భావించేలా అయన పలు సినిమాలలో చూపిన సహజ నటనను ఎప్పటికి మరచిపోలేం.ఓక విధంగా చెప్పాలంటే ఒకానొక టైంలో అంటే అయన స్టార్ డమ్ నడుస్తున్న రోజుల్లో అయన కోసమే ప్రత్యేకంగా పాత్రలను డైరెక్టర్లు సృష్టించేవారు అంటే కోట శ్రీనివాసరావు ఎంతగా,ఏ స్థాయిలో తన ప్రభావాన్ని తెలుగు సినిమా పరిశ్రమపై చూపించాడో ఇట్టే ఊహించవచ్చు.అన్నింటికీ మించి తెలుగు సినిమా పరిశ్రమ చరిత్రలోనే విలన్ పాత్రలకు కొత్త భాష్యం చెప్పిన నటులలో కోట శ్రీనివాసరావుగారిని కూడా ఓ ప్రముఖుడిగా మనం నిస్సందేహంగా భావించవచ్చు.ఇంకా చెప్పుకుంటూ పోతే విలన్ పాత్రలలో కోట గారు ఇచ్చే పేస్ ఎక్స్ప్రెషన్స్,అయా పాత్రకు అయన పలికించే ఉగ్రరూపం అత్యంత సహజంగా ఉండటం ఆయన నటన యొక్క గొప్పతనం, ప్రత్యేకత అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.ఏదిఏమైనా నవరసాలు పండించడంలో,తన నటనలో ఎ ా వి ద ,ా ్య ని ్న చూపడంలో,దర్శకులు తనకు ఏ పాత్ర ఇచ్చిన అందులో పరకాయ ప్రవేశం చేయడంలో తనకు తానే సాటి అయిన కోట శ్రీనివాసరావు గారు తన సుదీర్ఘమైన సినిమా కెరీర్ నుంచి అలిసి సోలిసి పోయి అంతిమంగా శాశ్వత నిష్క్రమణ తీసుకోవడం సినిమా అభిమానులం అయిన మనందరికీ అత్యంత బాధాకరమైన విషయం అయినప్పటికీ ‘ పుట్టినవాడు ఇప్పుడు కాకపోతే ఎప్పుడైనా గిట్టక మానడు ‘ అనే నీతి సూత్రాన్ని ఒక్కసారి మనమంతా గుర్తుచేసుకొని ఆ మహా,విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారికి ఈ విషాద సమయాన మనం ఘనమైన వీడ్కోలు చెప్పడమే కాదు వారి కుటుంబానికి సైతం మన ప్రగాఢ సానుభూతిని తెలియజేద్దాం ఏమైనా విలనీజం అనే మాటకు తన సమ్మోహనమైన,అసాధారణ నటన ద్వారా నూటికి నూరుపాళ్ళు న్యాయం చేకూర్చడమే కాదు,యావత్తు తెలుగు సినిమా పరిశ్రమ సైతం మరో పది కాలాల పాటు గుర్తుపెట్టుకునే ఓ ఎవర్ గ్రీన్ ఉత్తమ,విశిష్టనటుడు ఈ కోట శ్రీనివాసరావు గారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఏమైనా తెలుగు సినిమా దర్శకులు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శక్తి మేరకు వారు ఇచ్చిన పాత్రలో లీనమయ్యి ఆ పాత్రకు కొత్త సొగసులు అద్దడంలో అందెవేసిన చెయ్యి మాత్రమే కాదు తాను నటించిన సినిమాలు బంపర్,సూపర్ హిట్ లు కావడంలో తన వంతు పాత్రను చాలా అమోఘంగా పోషించిన ఈ విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారు సినిమాల నుంచే కాదు తన నిజ జీవితం నుంచి కూడా శాశ్వత నిష్క్రమణ తీసుకున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని తెలుగు చలన చిత్ర పరిశ్రమ మనుగడ సాగించినంత కాలం కూడా ఆయన పేరు ఓ చిరస్థాయిగా నిలిచే ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహనికి తావులేదు.అన్నింటికి మించి ఈ అత్యంత బాధాకరమైన సమయాన తెలుగు సినిమా అభిమానులం అయిన మనమంతా కోరుకోవాల్సింది ఒక్కటే అదేమంటే తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ఇంతకాలం ఆయన అందించిన అమూల్యమైన,అజరామమైన సేవలకుగాను ఆయన పేరు మీద ఏదేని ఒక అవార్డును ప్రవేశపెట్టడమో లేక ఏదేని స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడమే చేయాల్సిన గురుతరభాద్యత అటు తెలుగు చలనచిత్ర పరిశ్రమ పెద్దలపై ఇటు మన రాష్ట్ర ప్రభుత్వం వారి భుజస్కంధాలపై ఎంతైనా వుంది. అమర్ రహే!అమర్ రహే కోట శ్రీనివాసరావు వీరి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ

కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా
9848445134

# ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సమావేశం నిర్వహించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక ధరలు పెరగకుండా నియంత్రించాలని అన్నారు. ఇసుక సమస్య లబ్ధిదారులకు రాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు. వార్త పత్రికలో ఇసుక 6 వేలకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీని పై మండల స్థాయిలో తహసిల్దార్ లు దృష్టి సారించాలని, లబ్ధిదారుల పై రవాణా ఖర్చు మినహా ఇసుక కొనుగోలు నిమిత్తం ఎటువంటి భారం పడటానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద అధిక ధరలకు ఇసుక ఎవరు విక్రయిస్తున్నారో విచారించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జర్గకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక రవాణా కోసం తీసుకుంటే సమాచారం అందించాలని, అటువంటి వారి వారి పై పోలీస్ కేసు నమోదు జరుగుతుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి మోరం ఎంత అవసరం అవుతుందో పక్కా లెక్కలు వేయాలని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ లో మోరం అక్రమ రవాణా జర్గకుండా చూడాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు చేయాలని అన్నారు.మండల అధికారులు సెలవు రోజుల్లో హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని, ఏదైనా వ్యక్తిగత పని పై ఉండలేకపోతే ప్రత్యామ్నాయ అధికారి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు లబ్ధిదారుల ఉంటే వారి ట్రాక్టర్ లను కూడా ఉపయోగించి ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక, మోరం తరలింపు అనుమతుల మేరకు మాత్రమే జరగాలని, అనుమతి పత్రాలు లేనిది జర్గడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నోటి మాటతో ఇసుక, మోరం తరలించడానికి వీలు లేదని, సరియైన అనుమతి పత్రాలతో మాత్రమే రవాణా చేయాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, జెడ్పీ సి.ఈ.ఓ. వినోద్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రాళ్లకత్వ గ్రామంలో ఘనంగా బోనాల వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరిపారు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు ప్రత్యేక పూజలు చేశారు పెద్ద ఎత్తున జాతర జరిగింది డప్పుల వాద్యం మహిళల బోనాల ఊరేగింపు భక్తి పారవశ్యాన్ని నెలకొల్పాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ హాజరైనారు ప్రభాకర్ రెడ్డి ఖదీర్ నరేందర్ శ్రీకాంత్ గౌడ్ కృష్ణ రామకృష్ణ సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి సూర్యనారాయణ జయపాల్ రెడ్డి పాపయ్య ఆంజనేయులు మహేష్ నవీన్ గ్రామస్తులు పాల్గొన్నారు



# 20 కోట్లతో నిర్మించే ఆడిటోరియానికి పివి పేరు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో పటాన్చెరు పట్టణంలో చేపడుతున్న ఆడిటోరియానికి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెడుతున్నట్లు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు ఆడిటోరియం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆధునిక వసతులతో అందరికీ ఉపయోగపడేలా 4000 మంది సీటింగ్ సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని అన్నారు సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు తెలంగాణ గొప్పతనాన్ని విశ్వవ్యాపితం చేసిన దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరుని ఆడిటోరియానికి పెడుతున్నట్లు ఆయన తెలిపారు ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు భవిష్యత్తు తరాలకు పీవీ నరసింహారావు గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు



తెలిపారు,నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు సమీక్షలు సాంస్కృతిక కార్యక్రమాలు సదస్సులు నిర్వహించు కునేందుకు వీలుగా 6000 స్క్వేర్ ఫీట్స్ సామర్థ్యంతో రెండు అంతస్తుల్లో 2 వేల మంది చొప్పున 4 వేల మంది సీటింగ్ సామర్థ్యంతో ఆధునిక సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని అందంగా తీర్చిదిద్ద బోతున్నట్లు తెలిపారు,ఆడిటోరియం నిర్మాణా నికి గతంలో ఎం ఎస్ న్ ఫార్మా పరిశ్రమ 8 కోట్ల రూపాయలు అరబిందో సంస్థ రెండు కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు కేటాయించాయని పేర్కొన్నారు ఇటీవల జిహెచ్ఎంసి నుండి నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు వివిధ పరిశ్రమల సహకారంతో మిగిలిన 6 కోట్ల రూపాయల నిధులు ఆడిటోరియం అభివృద్ధికి కేటాయించ నున్నట్లు తెలిపారు అతి త్వరలో నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్ డిఈ నరేందర్ ఏఈ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు, మన వనరులు కర పత్రం విడుదల

## చేసిన తహసీల్దార్ శ్రీనివాస్, తెలంగాణ రైతు హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ కర్కు బస్వారాజ్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మన ఊరు, మన వనరులు, జై గ్రామ స్వరాజ్యం, జై భారత రాజ్యాంగం, జై ప్రజాస్వామ్యం, ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం -గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం కరపత్రాన్ని మండల తహసిల్దార్ శ్రీనివాస్ చేతుల మీద తెలంగాణ రైతు హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ కర్కు బస్వారాజ్ సోమవారం విడుదల చేయించారు. ఈ సందర్భంగా కర్కు బస్వారాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్73,74 రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చిన పంచాయతీ రాజ్ చట్టం ద్వారా మన గ్రామ జీవనోపాదులను,జీవన ప్రమాణాలను పెంపొందించుకొని గ్రామాన్ని స్వయం సమృద్ధి గ్రామ స్వరాజ్యంగా తయారు చేసుకునే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి సాధించి విద్య,వైద్యం ఉపాధి కూడు, గూడు, గౌరవమైన జీవితాన్ని గ్రామంలో ప్రతి పౌరునికి కల్పించాలని భారత రాజ్యాంగం చెబుతుంది. గ్రామాలలోని కొంతమంది స్వార్థపరులు ధనం దర్పం కులం బలం బలగం ప్రజల యొక్క బలహీనతలను ఆసరాగా చేసుకుని మనం వేసే ఓటును నోటు ద్వారా కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చి మన గ్రామ సహజ వనరులైన కొండలను గుట్టలను చెరువులను బావులను వాగులోని ఇసుకను నదులలోని ఇసుకను చెట్లను పుట్టను ప్రభుత్వ భూములను చెరువు శిఖరాలను భూదాన భూములను దేవాదాయ ధర్మదాయ మత సంస్థ భూములను పేదలకు ఇచ్చిన అసైన్మెంట్



సీలింగ్ భూములను పశువులకు మేత కొరకు ఏర్పాటు చేసిన గైరాని భూములను ఆక్రమిస్తూ అన్యక్రాంతం చేస్తూ మన గ్రామ ప్రకృతిని పర్యావరణ దెబ్బతీస్తున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను మాత్రమే కాక మనిషికి ఉన్న సహజ న్యాయ హక్కులను కూడా కాలరాస్తున్నారు ఆనాడు బ్రిటిష్ వారిని ఏ విధంగా తరిమి కొట్టినామో అదే విధంగా గ్రామంలోని స్వార్థపరులు అక్రమార్కులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని అన్నారు. మన గ్రామ ప్రకృతిని పర్యావరణాన్ని సహజ వనరులను కాపాడుకోవడానికి గ్రామ జనాభా కనుక్కునంగా మూడింతల మొక్కలు చెట్ల పెంపకాన్ని ప్రతి సంవత్సరం జూన్ నుండి ఆగస్టు మధ్యల కాలంలో చేపట్టాలి. రైతులు సాగు చేస్తున్న భూమి ఎప్పటికప్పుడు భూసార మట్టి పరీక్షలు నిర్వహించి రైతులు తమ పొలాల్లో సేంద్రియ ఎరువులతో పంటలు పండించేటట్లు ప్రోత్సహించాలి. ఈ సేంద్రియ ఎరువుల యూనిట్ లను ఏర్పాటు చేసే బాధ్యతలను గ్రామపంచాయతీ తీసుకోవాలి. అదేవిధంగా గ్రామాలలోని ఇల్లు లేని భూమిలేని నిరుపేదలను గుర్తించి పక్క ఇల్లు వ్యవసాయం చేసుకోవడానికి కనీసం ఒక ఎకరం భూమిని గ్రామపంచాయతీ నే కేటాయించాలి. పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నాం జనాభాను మౌలిక సదుపాయాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎస్సీ కాలనీలను వార్డులను ఉప పంచాయతీలుగా లేదా ప్రత్యేక పంచాయతీలు గుర్తించేందుకు గ్రామపంచాయతీ కృషి చేయాలి ఎస్సీ మరియు ఎస్టీలకు ఉప ప్రణాళికను ఏ విధంగా ఏర్పాటు చేసినారో అదే విధంగా గ్రామంలోని ఎస్సీల కొరకు ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేసేందుకు ప్రజలందరూ కృషి చేయాలి. గత 11 సంవత్సరాలుగా మన ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా రైతు రుణమాఫీ పేరు మీద సుమారు లక్ష 30 వేల కోట్ల రూపాయలు నేరుగా రైతు ఖాతాలో జమ చేసినట్లు ప్రభుత్వాలు చెబుతున్నాయి ఈ యొక్క రూపాయలను గ్రామపంచాయతీలో కేటాయించినట్లయితే రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి 15 కోట్ల నుండి 20 కోట్ల వరకు నిధులు కేటాయించి ఉంటే మన గ్రామాలు అభివృద్ధి అయ్యేవి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సాంఘిక ఆర్థిక సంక్షేమ శాఖల నుండి గ్రామాలను కేటాయిస్తే గ్రాండ్స్ పై గ్రామపంచాయతీకి గ్రామసభకు అధికారం కల్పించేందుకు కృషి చేయాలి అని అన్నారు. ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో ఆర్ ఐ, రాము, మారుతి పాల్గొన్నారు.

# స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలి

## రైతుల పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చట్టబద్ధత చేయాలి

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ...**

**నారాయణ పేట జిల్లా**

అఖిలభారత ఐక్య రైతు సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని ఉమ్మడి మాగనూరు మండల కేంద్రంలోని సోమవారం అఖిల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో డి.ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాము పాల్గొన్నారు.అనంతరం రాము మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు రైతులకు తెచ్చిన నూతన జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, రైతుల పండించిన పంటలకు మద్దతు ధర,గ్యారెంటీ చట్టాన్ని, స్వామినాథ్ సిఫారసును అమలు చేయాలని, రైతులు పండించిన వరి పంట కు కింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని పంట రుణాల మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని



రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఇంకా చేయలేదన్నారు వెంటనే రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.
ఈ జనరల్ బాడీ సమావేశానికి అఖిలభారత ఐక్య రైతు సంఘం అధ్యక్షుడు భగవంతు, కార్యదర్శి యాదగిరి, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్,పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్, రైతు సంఘం సంయుక్త మండల కార్యదర్శి రాజు,పి వై ఎల్ నాయకులు మల్లేష్, గోపాల్, బాలకృష్ణ,భూమా,నందు, కురువ శంకరప్ప,పి ఎల్లప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ విశ్వకర్మ యువజన కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీ చేసిన ఎం పీ గోడం నగేష్

**సమయజ్యోతి న్యూస్ జూలై 14 బజార్ హత్నూర్**

ప్రధానమంత్రి విశ్వకర్మ వృత్తి నైపుణ్యం పొందిన వారికి సోమ వారం నాడు ఆదిలాబాద్ లో ఎంపీ గోడం నగేష్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాజంలో ఉన్న అన్ని వృత్తి లకు చెందిన వారికి ఆర్థికంగా బలోపేతం చేయడానికి వృత్తి నైపుణ్యం ఇచ్చి వారికి సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు నాయకులు కనపర్తి చంద్రకాంత్ మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి లో 131 దరఖాస్తుల స్వీకరణ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ట్రైనీ కలెక్టర్ సలోని ఛాబ్రా లతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి వివిధ సమస్యల పై సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల కు సంబంధించిన 131 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం సీఎం ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీసి త్వరగా పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్,రోజూ వారి మెనూ,ఉదయం,మధ్యహ్నం,రాత్రి భోజనం,స్నాక్స్ తదితర వాటిని పర్యవేక్షించాలని,శానిటేషన్,రిజిస్టర్స్,ఆన్ లైన్ చెకింగ్,టీచర్స్ రోజు స్కూల్స్ కి వస్తున్నారా లేదా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ఎలా జరుగుతుంది,తదితర ఆకస్మిక తనిఖీలు చేయాలనీ,ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ తమ శాఖల పనితీరును ఆరా తీయాలని సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమలు,వాణిజ్య శాఖ ఆద్వర్యంలో డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్సెంజ్ తెలంగాణ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు,రెవెన్యు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ముదిరాజులు ఘనంగా జరుపుకున్న భీమన్న పండుగ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ లో భీమన్న పండగ వేడుకలను ముదిరాజ్ కులస్తులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ పార్క్ లో గల భీమన్న ఆలయంలో సోమవారం పండగ సందడి కనిపించింది. వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. భీమన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

## సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం

## అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం

### మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశంలో మంత్రి సీతక్క

హైదరాబాద్,జులై14(సమయజ్యోతి):

షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ -2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్‌ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకాహారం అందించడం లో లైన్ డిపార్ట్ మెంట్లు-గా వ్యవహరిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సివిల్ సప్లైస్, విద్యా శాఖ, టీజీ ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ విలువైన అభిప్రాయలు తెలియ చేశారు. వారి అభిప్రాయలను, అనుభవాలను, ఆలోచనలను ఆసక్తిగా విన్న మంత్రి సీతక్క వారి సూచనలతో తెలంగాణ పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు- వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడీల్లో ఎన్నో పోషకాలున్న కోడిగుడ్డు సరఫరాను నిలపి వేయగా..తెలంగాణలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు- చెప్పారు. నిపుణుల సలహ మేరకు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న తెలంగాణలో పోషకార లోపంతో పిల్లలు భాదపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు- వెల్లడించారు.పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహయక బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. అంగన్వాడీలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచేలా సేవల నాణ్యత పెంచుతున్నామని చెప్పారు. అమ్మ ఒడి నుంచి చిన్నారులు అంగన్వాడి బడి లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. అంగన్వాడీల్లో ఆహారంతో పాటు- అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్ కు తెలియ జెప్పాలని సూచించారు. ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాక్, జె ఎన్‌టీయూ వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నట్లు- తెలిపారు. హైదరాబాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహారం అందించేలా మొబైల్ అంగన్వాడీలు నిర్వహిస్తామన్నారు. వారానికి కనీసం రెండు సార్లు అయా ప్రాంతాల్లో పోషకాహారన్ని అందిస్తామని తెలిపారు. ఇక అంగన్వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తిని తెలిపిన నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన చిన్నారులే కీలకమన్నారు. అందుకే అంగన్వాడి కేంద్రాల సేవలపై పూర్తి దృష్టి సారించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. అంగన్వాడి సిబ్బంది స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తే ఫలితాలు మెరుగ్గా వస్తాయని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. మొదటి విడతలో 4,500 అంగన్వాడి కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయనున్నట్లు- పేర్కొన్నారు. వీటిలో పాలకూర, తోటకూర, మెంతికూర, టమాట, వంకాయ, బెండకాయ విత్తనాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో వీటిని పెంచి లబ్దిదారులకు వండి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్ వాడీ సేవల బలోపేతం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క తో పాటు- మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ. సృజన, తెలంగాణ ఫుడ్ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్ డీ ఎస్ జగన్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

నల్లగొండ,జులై14(సమయజ్యోతి):



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇవాళ పండుగ రోజు అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత సర్కార్ దొడ్డు బియ్యం కూడా నాణ్యంగా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్. కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని చెప్పారు. కాళేశ్వరం కట్టింది.. కూలింది బీఆర్ఎస్ హయాంలోనేనని మంత్రి ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయని చెప్పారు.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

రెండవ పేజీ తరువాయి

పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరపున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరపున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది.

చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే

కొత్తగా 3. 58 లక్షల

రేషన్ కార్డుల పంపిణీ

కొత్త రేషన్ కార్డుల ద్వారా

11.3 లక్షల మందికి లబ్ధి

బీఆర్ఎస్ హయాంలో

బెల్ట్ షాపులకే ప్రాధాన్యం

రైతులకు రుణమాఫీ...బోనస్

ఇచ్చిన ఘనత మాది కెసిఆర్ కట్టిన

కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది

ఇందుకు వారిని అక్కడే

ఉరితీసినా నష్టం లేదు

నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో

రేషన్ కార్డుల పంపిణీ

బిఆర్ఎస్ తీరుపై ఘాటు

విమర్శలు చేసిన సిఎం రేవంత్

నల్గొండ,జులై14

(సమయజ్యోతి):



బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎన్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఆదరణ కోల్పోయిన పార్టీలు

## ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే

హైదరాబాద్,జూలై14(సమయజ్యోతి):

ప్రజల్లో ఆదరణ కోల్పోతున్నా..ఎదురుదాడి విమర్శలతో పాతకాపులు మళ్లీ బయలుదేరారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా మార్చి, కుటుంబ సక్షేమమే ప్రజల సంక్షేమంగా మార్చిన నేతలు మళ్లీ ప్రజల్లో ఆదరణ కోసం నానా తంటాలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెటిఆర్‌లు సుద్దులు చెబుతున్నారు. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగతా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డ వీరు ఉనికి కోసం నానా తంటాలు పడక తప్పడం లేదు. వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్‌ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. మొత్తానికి ప్రజలతో పాటు, ఇతర పార్టీలు కూడా కెసిఆ÷-ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కడంలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఏకాకి అయ్యారు. కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. ప్రజల్లోకి వచ్చి పోరాటాలు చేసే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. ఆయన బాధ్యతలను ఇప్పుడు కొడుకు కెటిఆర్, అల్లుడు హరీశ్, కూతురు కవితలు మోస్తున్నారు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేసినప్పుడు కూడా కెసిఆర్‌ను ప్రజలు నమ్మలేదు, రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటు న్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. దీంతో ఆయన ఉనికి కోసం బిజెపి పంచన చేరి కేంద్రమంత్రి అయ్యారు. కేసీఆర్ నాయక త్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్‌ఎస్ నేతలు ఊరూరా ప్రచారం చేసి బొక్కబోర్లా పడ్డారు. కెసిఆర్ రంగు తెలియడంతో ఎన్నికలకు ముందే కమ్యూనిస్టులు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి. ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో జీరోతో డరౌట్ అయ్యారు. ఇప్పుడు మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేర లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. వైకాపా అధినేత, ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. రైతులకు పరామర్శల పేరుతో అలజడి సృష్టిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు. రాజకీయం చేయడం ద్వారా పబ్బం గడుపుకుని , మళ్లీ ప్రజల్లో సానుభూతి కోసం యత్నిస్తున్నారు. ఈ క్రమంలో తనతో పాటు, పార్టీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తూ దుమ్మెత్తి పోయడం అలవాటుగా చేసుకున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీరు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకిరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవు తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్ళీ అధికారాన్ని దక్కించు కుంటామన్న భరోసాను కల్పించారు. ఆ ప్రకాశం, పల్నాడు, చిత్తేరు. పులివెందులలోనూ జగన్ పర్యటించారు. మొన్నటి వరకు తాడేపల్లి చుట్టూ ముళ్ల కంచెలను నిర్మించారు. ఎవరు కూడా చూడడానికి కూడా రాకుండా చేసుకున్నారు. అధికారం పోవడంతో ఇక ప్రజల అవసరం తెలిసి వచ్చినట్లు ఉంది. ప్రతిరోజు ప్రజలను కలిసేందుకు జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లను చేయించారు. అదికారంలో ఉండగా వివిధ కేసుల్లో ఇరుక్కున్న వారిని న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహకారాన్ని అందించేందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేలా హామీ ఇస్తున్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.

# తెలంగాణ పట్ల వివక్షను మానండి

## వినతిపత్రాలపై దృష్టి పెట్టడం

## బిజెపి నేతలకు వేణుగోపాలాచారి సూచన

ఆదిలాబాద్,జూలై14(సమయజ్యోతి):



బిజెపి నేతలు ఇక్కడి పాలనపై విమర్శలు మాని కేంద్రం నుంచి సాయం అందించే పనులు చేయాలని కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బిజెపి నేతలు గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాల గురించి వారు పోరాడితే మంచిదని అన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలో దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామిని ఇవ్వడం ద్వారా ప్రజల్లో పేరు సంపాదించు కోవాలని అన్నారు. అనేక పథకాలకు సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు కలసి వినతి పత్రాలు సమర్పించినా వాటిపై చర్యలు లేవన్నారు. ఖాజీపేట రైల్ కోచ్ ఫ్యాక్టరీ,ఐటిఐఆర్ బయ్యారం ఉక్కు తదితర హామీల విషయంలో కేంద్రం మాట తప్పిందని అన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. ఇప్పటికే సిఎం, మంత్రులు పలుమార్లు ఢిల్లీలో ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారని అన్నారు. అవన్నీ సాధించాలని సూచించారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

# పశుపక్ష్యాదులను చూసి నేర్చుకోవాలి !

## (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,జూలై14(సమయజ్యోతి):

అన్ని జన్మలకన్నా మానవ జన్మ ఉత్కృష్టమైనదంటారు. మాట్లాడగలగడం వల్లనే అలా అని ఉంటారు. మిగతా జంతుజాలంతో పోలిస్తే మనావుడికి మాట్లాడడం, ఆలోచించడం వంటి ఉన్నత లక్షణాలు ఉన్నాయి. పశుపక్ష్యాదుల్లోనూ ఎన్నో ప్రత్యేకతలున్నాయి. సాటి ప్రాణికి సాయపడటం, ఆపదలో ఆదుకోవడం, అండగా నిలబడటం, ఆసరా కావడం లాంటివి చూడవచ్చు. కొన్ని సమయాల్లో పశుపక్ష్యాదుల్లో జన్మతః వచ్చే లక్షణాలు అరుదైనవిగా చూస్తాం. మనిషితో పోలిస్తే అవి ఎంతగా పరిణతితో ఉంటాయన్నది గమనించవచ్చు. ఒక కాకి మరణిస్తే ఎన్నో కాకులు చుట్టూ చేరతాయి. ఒక చీమ చనిపోతే మరో చీమ మోసుకుపోతుంది. ఒక పక్షి పెట్టిన గుడ్డును మరో పక్షి పొదిగి పిల్లల్ని చేస్తుంది. అలా చేసినందుకు అవి ఏ ప్రతిఫలాన్నీ ఆశించవు. కానీ బుద్ధిజీవి అనిపించుకున్న మానవుడు అలాంటి సేవలు చెయ్యాలంటే ప్రత్యేకంగా అలవాటు చేసుకోవాలి. లేదా ఇతరులెవరైనా ప్రేరణ కలిగించాలి. ఈ రెండూ కాకపోతే ఆ పని చెయ్యడం వల్ల కొంత ప్రతిఫలమైనా ఉండాలి. ఇది ఎంతవరకు సమంజసమో ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉత్కృష్టమైంది అనిపించుకున్న మానవజన్మ కలిగినందుకు అందరికీ ఉపయుక్తమై పనులు చెయ్యడానికి శ్రద్ధ చూపాలి. దీన్ని బాధ్యతాయుత ఆధ్యాత్మికత అంటారు. అప్పుడే మన జన్మకు సార్థకత ఉంటుంది. స్వార్థం లేకుండా సమాజం కోసం పాటుపడాలి.

# పూజలు సక్రమంగా జరిపించడం లేదు

## రంగంలో భవిష్యవాణి మాతంగి స్వర్ణలత

హైదరాబాద్,జూలై14(సమయజ్యోతి):

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు. 'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకొని చస్తారు. నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు- నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

# పాతబస్తీ పాడుబడ్డ ఇంట్లో అస్థిపంజరం కలకలం

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,జూలై14(సమయజ్యోతి):

నగరంలోని ఓ ఇంట్లో మనిషి అస్థిపంజరం ఉండటం కలకలం రేపింది. హబీబ్‌నగర్ పీఎస్ పరిధిలోని నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఏడేళ్లుగా ఆ ఇంటిలో ఎవరూ లేరని.. యజమాని విదేశాల్లో ఉన్నారని స్థానికులు తెలిపారు. అస్థిపంజరం ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్ అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించింది. ఇటీవల ఓ యువకుడు శిథిలావస్థలో ఉన్న ఆ ఇంటిలోకి వెళ్లినట్లు సమాచారం. లోపల అస్థిపంజరాన్ని వీడియోలో రికార్డు చేశాడని.. అది వైరల్ కావడంతో యువకుడిని పోలీసులు విచారించినట్లు తెలిసింది. క్రికెట్ బాల్ ఆ ఇంట్లో పడటంతో తీసుకునేందుకు వెళ్లానని యువకుడు తెలిపినట్లు సమాచారం.

# మహిళా పేషెంట్ పట్ల అసభ్య ప్రవర్తన

## వార్డుబాయ్‌ను చితకబాది పోలీసులకు అప్పగింత

హైదరాబాద్,జూలై14(సమయజ్యోతి):

హైదరాబాద్ విద్యానగర్ లోని ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రిలో దారుణం వెలుగుచూసింది. ఓ వార్డ్ బాయ్ మహిళా పేషెంట్ పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అసభ్య ప్రవర్తనతో మహిళా పేషంట్ కేకలు వేసింది. మహిళా పేషంట్ అరుపులతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అక్కడే ఉన్న బాధితురాలి కుటుంబ సభ్యులు వార్డ్ బాయ్ ని చితకబాదారు. అనంతరం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు. అసభ్యంగా ప్రవర్తించిన వార్డుబాయ్ ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం

# కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

## ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

## మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం

హైదరాబాద్,జూలై14(సమయజ్యోతి):

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు.దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

# తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

## కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు

న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటు-ను అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

## ఢిల్లీలోని ఆస్పత్రిలో చేరిక

న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా దిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ- స్నాతకోత్సవంలో జస్టియ్ గవాయ్ పాల్గొన్నారు. ఆ తర్వాతే ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది. అదేరోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ' భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్' అనే అంశంపై జస్టిస్ గవాయ్ ప్రసంగం చేశారు. బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేడ్కర్ -రాజ్యాంగ సభ- భారత రాజ్యాంగం' పేరిట పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు.

# ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదరింపులు

## అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు

న్యూఢిల్లీ,జూలై14(సమయజ్యోతి):

దేశంలో బాంబు బెదిరింపులు తమాషాగా మారాయి. ఢిల్లీలోని పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని చాణక్యపురిలో గల నేవీ స్కూల్, ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు- బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వెల్లడించారు

# హాస్టల్ బిల్డింగ్ నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి,జూలై14(సమయజ్యోతి):

బిసి బాలికల హాస్టల్ బిల్డింగ్ పై నుండి దూకి ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో చోటు చేసుకుంది. మహబూబ్‌నగర్‌కు చెందిన సంధ్యను ఆమె తల్లిదండ్రులు.. ఆదివారం తూప్రాన్‌పేటలోని జ్యోతిబాపూలే హాస్టల్‌లో చేర్పించారు. విద్యార్థినికి హాస్టల్‌లో ఉండటం ఇష్టంలేకపోయిన సర్దిచెప్పి బలవంతంగా హాస్టల్‌లో చేర్పించి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. దీంతో హాస్టల్ నాలుగో అంతస్తు నుండి దూకి సంధ్య ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం సంధ్య ఐదవ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. సమాచార అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు.

# సినిమా షూటింగ్‌లో అపశృతి

## స్టంట్ మాస్టర్ రాజు మృతి

చెన్నై,జూలై14(సమయజ్యోతి):

తమిళ సినీ పరిశ్రమలో విషాదం చోటు- చేసుకుంది. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా భారీ యాక్షన్ సీన్ చిత్రీకరణలో స్టంట్ మ్యాన్ ఎస్ఎమ్ రాజు ప్రాణాలు కోల్పోయారు. పా రంజిత్ దర్శకత్వంలో ఆర్య నటిస్తున్న 'వెట్టువమ్' సినిమా షూటింగ్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం కారు స్టంట్ చేస్తున్న సమయంలో రాజు గుండెపోటుకు గురయ్యారు. వెంటనే రాజుని వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజు మృతికి తమిళ చిత్ర పరిశ్రమలోని పలువురు నటులు సంతాపం తెలియజేశారు. ఆయనతో కలిసి పలు చిత్రాల్లో కలిసి పని చేసిన హీరో విశాల్.. రాజు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజు కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మరో స్టంట్ మాస్టర్ సిల్వ కూడా రాజు మరణానికి సానుభూతి తెలియజేశారు. కారు జంపింగ్ స్టంట్స్ చేయడంలో రాజు తర్వాతే ఎవరైనా అని.. ఆయన మరణం స్టంట్ యూనియన్‌తో పాటు- చిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు.

# విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):**

విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్య్ర విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అసవరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్య్రం, భావ వ్యవక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):**

నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, తదితరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాసిక్యూషన్ కంప్లయింట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జూలై 29న దీనిపై తీర్పు వెలువరించనుంది.

# ప్రేమికుడి మోజులో భర్తను హత్యచేసిన భార్య

## బీహార్‌లో మరో ఘాతుకం

**పాట్నా,జులై14(సమయజ్యోతి):**

బీహార్‌లో మరో భర్త హంతకురాలు పట్టుబడింది. కొడుకు చూస్తుండగానే భర్తను దారుణంగా హత్యచేసింది. కలకాలం కలిసుండాల్సిన దంపతులు.. పక్కదారి పట్టి కట్టు-కున్నవాళ్లనే కడతేర్చేస్తున్నారు. ఇటీవల కాలంలో దేశంలో ఇలాంటి ఘటనలు ఎక్కువైపోతున్నాయి. ఎక్కడొక చోట నారీమణులు.. తమ భాగస్వాములను హతమారుస్తూనే ఉంటున్నారు. ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను కాదను కుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే బీహార్‌లో చోటు-చేసుకుంది. కన్న కొడుకు చూస్తుండగానే భర్తను కడతేర్చింది ఓ ఇల్లాలు. బీహార్‌లోని పూర్ణియా జిల్లాకు చెందిన ఉషా దేవి(35), బాలో దాస్ (45) భార్యాభర్తలు. ముగ్గురు పిల్లలు ఉన్నారు. బాలో దాస్ పంజాబ్‌లో కూలీగా పని చేస్తున్నాడు. అయితే ఉషా దేవి గ్రామంలో ఉన్న వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది. ప్రేమికుడితో వెళ్లిపోవాలన్న ఆలోచనతో భర్తకు సంబంధించిన ఆస్తిని అమ్మేందుకు ప్రయత్నించింది. అయితే సడన్‌గా భర్త గ్రామంలోకి వచ్చాడు. దీంతో భార్య బండారం బయటపడింది. ఆమెతో నిత్యం గొడవలు జరుగుతున్నాయి. దీంతో ఎలాగైనా భర్తను వదిలించుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఒక పదునైన ఆయుధంతో భర్త దాస్‌పై దాడి చేయడంతో ప్రాణాలు కోల్పోయాడు. దాడి సమయంలో కుమారుడు శైలేంద్ర నిద్రలోంచి లేచాడు. రక్తం చిమ్మడంతో మెలుకువ వచ్చింది. అయితే ఎవరి-కై-నా చెబితే నీకు ఇలాంటి గతే పడుతుందని హెచ్చరించడంతో భయపడ్డాడు. తన తండ్రిని తల్లి చంపడం కళ్లరా చూసినట్లు-గా శైలేంద్ర తెలిపాడు. అత్తకు చెప్పేందుకు ఉదయం వరకు వేచి ఉన్నట్లు-బాలుడు చెప్పాడు. అనంతరం గ్రామస్తులకు తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. నిందితురాలిని అదుపులోకి తీసుకోగా నేరాన్ని అంగీకరించింది. ప్రియుడితో పారిపోయేందుకు ఈ హత్య చేసినట్లు-గా ఒప్పుకుంది. తండ్రి హత్య.. తల్లి జైలుకు వెళ్లడంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు.

# అత్తింటి వేధింపులకు వివాహిత బలి

## వేధింపులు తట్టుకోలేక డెంటిస్టు ఆత్మహత్య

**హన్మకొండ,జులై14(సమయజ్యోతి):**

అత్తింటి వేధింపులకు ఓ అబల బలయ్యింది. డాక్టర్ అయినా ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. వేధింపులు భరించలేక ఓ దంత వైద్యురాలు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన సోమవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో చోటుచేసుకుంది.అయితే, ప్రత్యూష ఒంటిపై గాయాలు ఉండటంతో ఆమె తల్లిదండ్రులు హసన్‌పర్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రత్యూషది ఆత్మహత్య కాదని.. భర్త, అత్తమామలు చిత్రహింసలకు గురిచేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సృజన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా కమలాపూర్ మండలం మంగపేటకు చెందిన వైద్యుడు సృజన్‌తో వరంగల్‌కు చెందిన డెంటిస్ట్ ప్రత్యూషకు 2017లో వివాహమైంది. పెళ్లి సమయంలో వరుడికి రూ.30లక్షల కట్నం, 30 తులాల బంగారం, ఖరీదైన కారు ఇచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. కొంతకాలం హైదరాబాద్‌లో ఉన్న ఈ కుటుంబం.. గతేడాది హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది.కొన్నాళ్ల క్రితం సృజన్‌కు హనుమకొండకు చెందిన ఓ యువతితో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో తన కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడమేకాకుండా భార్య ప్రత్యూషను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. అత్తమామలు కూడా వారి కుమారుడికే మద్దతుగా నిలుస్తూ కోడల్ని వేధించారు. దీంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష ఆదివారం భర్త ఇంట్లో ఉండగానే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన భర్త, స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు.

# నిమిష ప్రియ కేసులో చేతులెత్తేసిన కేంద్రం

## ఉరిశిక్ష ఆపేందుకు చేయగలిగిందేమీ లేదు-సుప్రీంకు వివరించిన కేంద్ర ప్రభుత్వం

### బ్లడ్మనీ ఆప్షన్‌పైనే ఆశలు పెట్టుకున్న కుటుంబం

**న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):**

కేరళకు చెందిన నర్స్ నిమిష ప్రియకు యెమెన్‌లో పడిన మరణశిక్ష విషయంలో అన్ని దారులు మూసుకుపోయాయని కేంద్రం సుప్రీంకు తెలియచేసింది. ఉరిశిక్ష అమలుకు ఇంకా రెండురోజుల సమయమే ఉన్నందున, ఆ శిక్షను ఆపేందుకు ఇప్పుడు భారత్ వద్ద పెద్దగా మార్గాలేమీ లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇక మిగిలింది బ్లడ్ మనీ ఆప్షనే. అయితే అది ప్రైవేటు- సంప్రదింపు అని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసింది. హూతీల పాలనలో ఉన్న యెమెన్ చట్టాల ప్రకారం.. నేరం రుజువైన తర్వాత కూడా దోషిని బాధిత కుటుంబం క్షమిస్తే శిక్ష తప్పుతుంది. ఆ కుటుంబం బ్లడ్‌మనీకి అంగీకరిస్తే అది సాధ్యమవుతుంది. ఈ విషయంలో నిమిష కుటుంబం.. బాధిత కుటుంబంతో సంప్రదింపులు కొనసాగిస్తోందని 'ది సేవ్ నిమిషప్రియ ఆర్గనైజేషన్' సుప్రీంకోర్టుకు వెల్లడించింది. చెప్పుకోదగ్గ స్థాయిలో ధనాన్ని సేకరించింది. అయితే ఈ విషయంపై చర్చించేందుకు ఆ కుటుంబం, హూతీ యంత్రాంగం నిరాకరిస్తోంది. ఈ వ్యవహారం తమ గౌరవానికి సంబంధించినదిగా వారు చెప్తున్నారు. ఆ మొత్తం పెరిగితే.. వారి అభిప్రాయం మారుతుందో లేదో తెలియదు. ఇప్పటికైతే ఆ చర్చలు నిలిచిపోయాయని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి కోర్టులో వెల్లడించారు. జులై 16న యెమెన్‌లో ఉరిశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా హత్య కేసులో మరణశిక్ష ఎదుర్కొంటున్న నిమిషను కాపాడేందుకు భారత ప్రభుత్వం వద్ద ఉన్న అవకాశాలు అతితక్కువని కేంద్రం తరపున భారత అటార్నీ జనరల్ సుప్రీం ధర్మాసనానికి నివేదించారు. ప్రియ ఉరిశిక్ష ఉత్తర్వును నిలిపివేయడానికి భారత ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. అయితే, బ్లడ్ మనీ సెటిల్‌మెంట్ మాత్రమే నిమిషను కాపాడగలిగే ఏకైక మార్గం అని ఏజీఐ వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలియజేశారు. నిమిష ప్రియను ఉరిశిక్ష నుంచి దౌత్యపరమైన చర్చల ద్వారా రక్షించేలా భారత ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ.. ఆమె తరపు న్యాయవాది సుప్రీంకోర్టులో 10వ తేదీన అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ పై విచారణ జరిపింది. కేంద్రం తరపున భారత అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తన వాదనలు వినిపించారు. జులై 16న కేరళ నర్సు మరణశిక్షను ఆపేందుకు లేదా వాయిదా వేయించేందుకు భారత ప్రభుత్వం వద్ద మిగిలి ఉన్న అవకాశాలు అతి తక్కువని తెలిపారు. భారత్-యెమెన్‌ల మధ్య దౌత్యపరంగా సత్సంబంధాలు లేకపోవడమూ ఒక కారణమని అన్నారు. నిమిష తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు ఈ కేసు తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. కేసు స్థితి గురించి ఇరువర్గాల తదుపరి విచారణలో కోర్టుకు తెలియజేయవచ్చని బెంచ్ తన ఉత్తర్వులో పేర్కొంది. ఈ సందర్భంగా జస్టిస్ సందీప్ మెహతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ లోగా ఆమె ప్రాణాలు కోల్పోతే అది అత్యంత విచారకరమని అన్నారు. అయితే, ఇప్పటికే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నిమిషను ప్రధాని కాపాడాలని కోరుతూ విదేశాంగశాఖ మంత్రి జై జైశంకర్‌కు లేఖ రాశారు. కేరళకు చెందిన నిమిష ప్రియ నర్సు కోర్సు పూర్తి చేసి 2008లో యెమెన్‌లో ఉద్యోగంలో చేరింది. 2011లో ఆమెకు థామస్ అనే వ్యక్తితో వివాహమైంది. ఆ తర్వాత ఇద్దరూ కలిసి క్లినిక్ తెరవాలనుకున్నారు. యెమెన్‌లో ఇతర దేశస్థులు



సొంతంగా వ్యాపారం చేయడం కుదరదు. అందుకని స్థానికుడైన తలాల్ అదిబ్ మెహదితో కలిసి అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను మొదలుపెట్టారు. అయితే, 2014లో నిమిష భర్త, కూతురు ఆర్థిక కారణాల కారణంగా ఇండియాకు తిరిగొచ్చేశారు. నిమిష మాత్రం యెమెన్ అంతర్యుద్ధంలో చిక్కుకుని ఇంటికి తిరిగిరాలేక పోయింది. ఆ తర్వాత నుంచి మెహది ఆమె పాస్ పోర్టు, డబ్బు లాక్కుని చిత్రహింసలకు గురిచేశాడు. దీంతో 2016లో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయినా ఫలితం దక్కకపోవడంతో.. 2017లో ఓ రోజున తన పాస్పోర్టు తీసుకునేందుకు మెహదీకి మత్తుమందు ఇచ్చింది. దురదృష్టవశాత్తూ డోసు ఎక్కువై మెహదీ చనిపోవడంతో అతడి మృతదేహాన్ని వాటర్ ట్యాంకులో పడేసి సౌదీకి పారిపోయేందుకు ప్రయత్నిస్తూ పోలీసులకు పట్టు-బడింది. గత ఏడాది నిమిష తల్లి ప్రేమకుమారి యెమెన్ వెళ్లారు. తనకున్న పరిచయాల ఆధారంగా బ్లడ్‌మనీ ఇచ్చి, తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేశారు. ప్రియ కుటుంబం మిలియన్ డాలర్లు (రూ.8.6 కోట్లు)ను బాధిత కుటుంబానికి ఇచ్చేందుకు సిద్ధమైంది. దీనిపై అటువైపు నుంచి స్పందన రాలేదని బాబుజాన్ అనే యాక్టివిస్ట్ ఓ ఆంగ్ల పత్రికకు వెల్లడించారు.

# ఆదాయపు పన్ను మినహాయింపు

## బోగస్ సర్టిఫికెట్లతో బురిడీ

## దేశవ్యాప్తంగా పలుచోట్ల ఐటి దాడులు

**న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):**

అక్రమ పద్ధతుల్లో ఆదాయపు పన్ను మినహాయింపులు పొందే విషయంలో పన్ను చెల్లింపుదారులకు సాయపడుతున్న వ్యక్తులు, సంస్థలపై ఆదాయ పన్ను విభాగం కొరడా ఝుళిపించింది. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సోమవారం దాడులు చేపట్టింది. పన్ను మినహాయింపులు పొందేందుకు అవసరమైన బోగస్ పత్రాలు సమకూర్చడంలో వ్యక్తులు, సంస్థలు సాయపడుతున్నాయన్న సమాచారం మేరకు ఐటీ- విభాగం ఈ సోదాలు నిర్వహించింది. రాజకీయ పార్టీలకు విరాళాలు, ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చుల పేరిట నకిలీ బిల్లులు సమకూరుస్తున్నట్లు ఐటీ విభాగం గుర్తించింది. పాత పన్ను విధానంలో సెక్షన్ 80జీజీసీ కింద వ్యక్తులు ఎవరైనా రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వొచ్చు. ఈ మొత్తాన్ని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపుగా చూపించుకోవచ్చు. ఇదే అదునుగా కొందరు మధ్యవర్తులు బోగస్ డొనేషన్లను పన్ను చెల్లింపుదారులకు సమకూరుస్తున్నట్లు- ఐటీ- విభాగం గుర్తించింది. ఆపరేషన్‌లో భాగంగా సంస్థలతో పాటు- పన్ను సలహాదారులు, అకౌంటెంట్ల కార్యాలయాల్లోనూ ఈ సోదాలు నిర్వహించింది. అనుమానిత మినహాయింపులు ఉన్నాయయని, రివైజ్డ్, అప్‌డేట్ చేసిన రిటర్నులు దాఖలు చేయాలంటూ ఐటీ విభాగం సూచించినప్పటికీ కొందరు పన్ను చెల్లింపుదారులు పెడచెవిన పెట్టడంతో దేశవ్యాప్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టింది.

# అంతర్జాతీయప్రమాణాలతో విశాఖ పోర్ట్ : కేంద్రమంత్రి

**విశాఖపట్నం,జులై14(సమయజ్యోతి):**

ప్రపంచంలోని 20 అద్భుత నౌకాశ్రయాలలో విశాఖపట్నం పోర్ట్ ఒకటని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్ చెప్పారు. విశాఖకు వచ్చిన ఆయన సోమవారం 320 కోట్ల రూపాయలతో చేసిన పోర్ట్ ఆధునీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బిమ్స్ టెక్ పేరుతో మ్యారి టైం కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సదస్సులో అంతర్జాతీయ వాటర్ వేస్, మారి-టైమ్ ట్రేడ్ కి సంబంధించి అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో మారి -టైం ట్రాన్స్ పోర్ట్ అగ్రిమెంట్ జరిగింది. ఈ కాంక్లేవ్ కు ఆరు దేశాల నుండి 26 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి చర్చించారు.

# పదవుల కోసం ఎప్పుడూ వెంపర్లాడలేదు

## వచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహించా

## గవర్నర్‌గా సిఫార్సు చేయడంపై బాబుకు థ్యాంక్స్

## కేంద్రమాజీమంత్రి అశోక్ గజపతి రాజు

**విజయనగరం,జులై14(సమయజ్యోతి):**

తానెప్పుడూ పదవుల కోసం వెంపర్లాడలేదని తెదేపా సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అయితే ఏ పదవి తీసుకున్నా బాధ్యతగా పనిచేశానని అన్నారు. గవర్నర్‌గా తన పేరును సిఫార్సు చేసిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గోవా గవర్నర్‌గా నియమితులైనట్లు వార్తల నేపథ్యంలో ఆయన స్పందించారు. అవకాశాల కోసం తానెప్పుడూ పరుగెత్తలేదని అశోక్ గజపతిరాజు అన్నారు. అవకాశాలు వచ్చిప్పుడు బాధ్యతగా స్వీకరించానని చెప్పారు. గవర్నర్‌గా తన పేరును సీఎం చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉందన్నారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదు.. దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు. గోవా అంటే ప్రియ మిత్రుడు మనోహర్ పారికర్ గుర్తొస్తారు. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో అమ్మాయిలకూ చదివే అవకాశం కల్పించాలని ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కోరాను. దేశానికి సేవ చేసే అవకాశం మరోసారి లభించడం ఆనందంగా ఉందని అన్నారు. అభినందనలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని అశోక్ గజపతిరాజు అన్నారు. తను ఏ పదవి చేపట్టినా బాధ్యతాయుతంగా,నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు.




# ఆదాయపు పన్ను మినహాయింపు

## బోగస్ సర్టిఫికెట్లతో బురిడీ

## దేశవ్యాప్తంగా పలుచోట్ల ఐటి దాడులు

**న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):**

అక్రమ పద్ధతుల్లో ఆదాయపు పన్ను మినహాయింపులు పొందే విషయంలో పన్ను చెల్లింపుదారులకు సాయపడుతున్న వ్యక్తులు, సంస్థలపై ఆదాయ పన్ను విభాగం కొరడా ఝుళిపించింది. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సోమవారం దాడులు చేపట్టింది. పన్ను మినహాయింపులు పొందేందుకు అవసరమైన బోగస్ పత్రాలు సమకూర్చడంలో వ్యక్తులు, సంస్థలు సాయపడుతున్నాయన్న సమాచారం మేరకు ఐటీ- విభాగం ఈ సోదాలు నిర్వహించింది. రాజకీయ పార్టీలకు విరాళాలు, ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చుల పేరిట నకిలీ బిల్లులు సమకూరుస్తున్నట్లు ఐటీ విభాగం గుర్తించింది. పాత పన్ను విధానంలో సెక్షన్ 80జీజీసీ కింద వ్యక్తులు ఎవరైనా రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వొచ్చు. ఈ మొత్తాన్ని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపుగా చూపించుకోవచ్చు. ఇదే అదునుగా కొందరు మధ్యవర్తులు బోగస్ డొనేషన్లను పన్ను చెల్లింపుదారులకు సమకూరుస్తున్నట్లు- ఐటీ- విభాగం గుర్తించింది. ఆపరేషన్‌లో భాగంగా సంస్థలతో పాటు- పన్ను సలహాదారులు, అకౌంటెంట్ల కార్యాలయాల్లోనూ ఈ సోదాలు నిర్వహించింది. అనుమానిత మినహాయింపులు ఉన్నాయయని, రివైజ్డ్, అప్‌డేట్ చేసిన రిటర్నులు దాఖలు చేయాలంటూ ఐటీ విభాగం సూచించినప్పటికీ కొందరు పన్ను చెల్లింపుదారులు పెడచెవిన పెట్టడంతో దేశవ్యాప్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టింది.


# అటవీశాఖలో ఖాళీల భర్తీకి సర్వీస్ కమిషన్ నిర్ణయం

**అమరావతి,జులై14(సమయజ్యోతి):**

రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సోమవారం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ శాఖలో జనరల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 691 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. జులై 16 నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చని వివరించింది. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీ ఆఖరు అని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొంది.

# కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

## 16న జరిగే సమావేశంపై కసరత్తు

హైదరాబాద్,జులై14(సమయజ్యోతి):

కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యాయ పరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు- ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు- గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు-, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు-, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ-ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు- గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు- ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

# జూలై నెల నడుస్తున్న డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల నియామకం లేదు.

## - తెలంగాణ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సంఘం

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను వెంటనే నియమించాలని తెలంగాణ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు.సోమవారం, తెలంగాణ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ మరియు ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్,డాక్టర్ సాలెహా తబస్సుమ్ మరియు భువన మీడియాతో మాట్లాడుతూ,జూన్ 2 నుండి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయని,అయితే 45 రోజులు గడిచినప్పటికీ,గెస్ట్ లెక్చరర్లను నియమించకపోవడంతో తరగతులు నిర్వహించడం లేదని అన్నారు.దీని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.గత ఐదు సంవత్సరాలుగా వివిధ కళాశాలల్లో పనిచేస్తున్న ప్రతి గెస్ట్ లెక్చరర్ను స్వయంచాలకంగా పునరుద్ధరించి తిరిగి విధుల్లో చేర్చుకోవాలని వారు అన్నారు.అదేవిధంగా ముగ్గురు సభ్యుల కమిటీ డెమో వ్యవస్థను రద్దు చేయాలని,12 నెలల జీతం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ గెస్ట్ లెక్చరర్లకు ఇచ్చిన హామీని అమలు చేయడం ద్వారా యాభై వేల జీతం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.అనంతరం తెలంగాణ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం ప్రజా ఫిర్యాదుల విభాగంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను కలిసి లిఖితపూర్వక మెమోరాండం అందజేసి,గెస్ట్ లెక్చరర్లకు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి,వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బి.రాహుల్,ఉపాధ్యక్షుడు సుభాష్, కోశాధికారి ఆనంద్, నారాయణ,జావేద్, ప్రవీణ్ కుమార్,డాక్టర్ ఎం.రాధ,డాక్టర్ అఫ్రీన్ సుల్తాన్,సమియా సుల్తానా,ఎం.ఏ. రఫీక్, బి.ఆనంద్,డాక్టర్ నంద్ కుమార్, పి.సాయి కిరణ్,భువన, రాహుల్, స్వామి,సంజీవ్ మరియు వివిధ కళాశాలల గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.




# లార్డ్స్ టెస్ట్‌లో టీమిండియా ఓటమి

## చేజేతులా జార్చుకున్న విజయం

లండన్,జులై14(సమయజ్యోతి):

లార్డ్స్‌లో జరిగిన ఉత్కంఠభరిత టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు భారత్‌పై 22 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఈ విజయంతో ఇంగ్లండ్ 2-1 ఆధిక్యంలో నిలిచింది. భారత ఆటగాడు రవీంద్ర జడేజా చివరి వరకు అద్భుతంగా పోరాడినప్పటికీ, జట్టుకు ఫలితం లేకుండా పోయింది. ఈ మ్యాచ్‌లో జడేజా చేసిన కృషి అభిమానులను ఆకట్టుకున్నప్పటికీ, అది చివరకు జట్టును గెలిపించలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా టీ-మిండియాను కట్టడి చేశారు. వారి నిరంతర ఒత్తిడి, వ్యూహాత్మక బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా, ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్లు అండర్సన్, బ్రాడ్ కీలక వికెట్లు- తీసుకుని భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. భారత బ్యాట్స్‌మెన్ ఈ ఒత్తిడిని తట్టు-కోలేక, కీలక సమయాల్లో వికెట్లు- కోల్పోయారు. జడేజా మాత్రం చివరి వరకు పట్టు-దలతో ఆడాడు. అతని ఆట భారత జట్టు-కు గెలుస్తామని అనిపించినప్పటికీ, ఇంగ్లండ్ బౌలర్ల దాడి ముందు ఆ ఆశలు ఆవిరయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు అద్భుతంగా టీమిండియాను కట్టడి చేశారు. వారి నిరంతర ఒత్తిడి, వ్యూహాత్మక బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా, ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్లు అండర్సన్, బ్రాడ్ కీలక వికెట్లు- తీసుకుని భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. భారత బ్యాట్స్‌మెన్ ఈ ఒత్తిడిని తట్టు-కోలేక, కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయారు. జడేజా మాత్రం చివరి వరకు పట్టు-దలతో ఆడాడు. అతని ఆట భారత జట్టు-కు గెలుస్తామని అనిపించినప్పటికీ, ఇంగ్లండ్ బౌలర్ల దాడి ముందు ఆ ఆశలు ఆవిరయ్యాయి. సోమవారం లార్డ్స్ -టె-స్ట్ చివరి రోజున, ఆతిథ్య జట్టు- భారత జట్టు-ను 170 పరుగులకు ఆలౌట్ చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో, ఇంగ్లాండ్ భారతదేశంతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో ఉంది. అంతకుముందు, బెన్ స్టోక్స్ జట్టు లీడ్స్ టెస్ట్‌లో భారత్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించింది. అదే సమయంలో, భారత జట్టు రెండవ -టెస్ట్ ను 336 పరుగుల తేడాతో గెలుచుకుంది. లార్డ్స్ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో 10 వికెట్లకు 387 పరుగులు చేసింది. వారి తరఫున జో రూట్ 104 పరుగులు, జేమీ స్మిత్, బ్రైడాన్ కార్స్ వరుసగా 51, 56 పరుగులు చేశారు. ఆ తర్వాత భారత్ కూడా 10 వికెట్లకు 387 పరుగులు చేసింది. వారి తరఫున కేఎల్ రాహుల్ 100, రిషబ్ పంత్ 74, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 10 వికెట్లు- కోల్పోయి 192 పరుగులు చేసి భారత్ ముందు 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దానిని భారత జట్టు- సాధించలేకపోయింది. చివరకు 170 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ తరఫున ప్రధానంగా జడేజా 61, కేఎ రాహుల్ 39, కరుణ్ నాయర్ 14, నితీష్ 13 పరుగులే అత్యధికం కావడం విశేషం. జడేజా 61 పరుగులతో నాటౌట్???గా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో 181 బంతులు ఎదుర్కొని నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు.

# ధర్మవరం పట్టు చీరకు జాతీయ గుర్తింపు

సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ధర్మవరం చేనేత

ఢిల్లీలో అవార్డు అందుకున్న మంత్రి సవిత

న్యూఢిల్లీ,జులై14(సమయజ్యోతి):

మన ధర్మవరం చేనేత పట్టు- చీరకు జాతీయ గుర్తింపు లభించింది.. దీనికి సంబంధించిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి 2024 అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సవిత, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అందుకున్నారు.. కాగా, భారత దేశ సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ధర్మవరం చేనేత పట్టు- చీర 2024 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' కార్యక్రమం క్రింద ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది.. ఈ గౌరవం ధర్మవరం పట్టు- చీరల ప్రత్యేకతను, నైపుణ్య సంపదను దేశ వ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపుచేసే దిశగా కీలకంగా మారుతుందని అంచనా వేస్తున్నారు.. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు- చేసిన అవార్డు ప్రదానోత్సవంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా.. ఏపీ బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత.. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంయుక్తంగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ఈ అవార్డులు వాణిజ్య రంగానికే కాకుండా, స్థానిక పరిశ్రమలకు విశేష ప్రోత్సాహం కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం హస్తకళల ప్రదర్శన మాత్రమే కాకుండా, భారతదేశ భవిష్యత్తుకు ఒక సాంస్కృతిక గుర్తింపుగా నిలుస్తుందన్నారు. ఈ అవార్డులు ఆంధ్రప్రదేశ్‌కు లభించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి సవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..




# గుండెనొప్పితో విద్యార్థి మృతి

హనమకొండ,జులై14(సమయజ్యోతి):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల కళాశాలలో విషాదం చోటు చేసుకుంది. గుండె నొప్పితో ఇంటర్ సెకండియర్ విద్యార్థి మృతి చెందాడు. ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బత్తిని మనితేజ (17) గుండె నొప్పితో మృత్యుఒడికి చేరుకున్నాడు. మణితేజ స్వగ్రామం శాయంపేట మండలం ప్రగతి సింగారంగా తెలిసింది.

# తెలంగాణ యూరియా ఇతర రాష్ట్రాలకు మళ్లింపు

## కేంద్రంపై మండిపడ్డ ఎంపి వంశీకృష్ణ

పెద్దపల్లి,జులై14(సమయజ్యోతి):

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమ లేదని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. సోమవారం ఎంపీ వంశీ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగానికి ఎరువులను అందించేందుకు కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన 60 శాతం యూరియా కోటాను 30 శాతానికి తగ్గించడం అన్యాయమన్నారు.తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న యూరియాను స్థానిక రైతాంగానికి ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడం సరైన విధానం కాదని దుయ్యబట్టారు. తెలంగాణకి ఇచ్చే కోటాను కేంద్రం ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలకు తరలిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. తెలంగాణ కేంద్రానికి రూపాయి ఇస్తుంటే.. కేంద్రం తిరిగి 30 పైసలు మాత్రమే మనకి ఇస్తోందన్నారు. తెలంగాణపై అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ప్రియారిటీ- ఇస్తోందని.. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రానున్న రోజుల్లో ఎక్కడికక్కడ ఎండగడతామని హెచ్చరించారు. తెలంగాణలో యూరియా కొరతపై కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్తానని.. తెలంగాణ రైతాంగానికి న్యాయం జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు.

# మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం: బిజెపి

నల్లగొండ,జులై14(సమయజ్యోతి):

మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలనుచేర్చడాన్ని అంగీకరించబోమన్నారు. భారత్‌లోనే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కుటుంబ పాలన నడుస్తోందని రామచందర్ రావు ఆరోపించారు. కుటుంబ పాలనను పారదోలి మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తున్నదని ధీమా వ్యక్తం చేశారు. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ వెళ్లారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు తను వ్యతిరేకం కాదని, మత పరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని రామచందర్ రావు అన్నారు.

# సిరిసిల్ల పట్టణంలో కృతజ్ఞత ర్యాలీ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన మాట తప్పకుండా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ తెచ్చి అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు, సిరిసిల్ల పట్టణ పురవీధుల్లో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, క్యాబినెట్ మంత్రులకు సిరిసిల్ల నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.




# విద్యార్థుల మధ్య ఘర్షణలో ఒకరు మృతి

విజయనగరం,జులై14(సమయజ్యోతి):

విజయనగరం జిల్లా బొబ్బిలిలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ గొడవలో ఓ విద్యార్థి మృతిచెందాడు. పట్టణంలోని ఓ ప్రైవేటు- పాఠశాలలో ఈ ఘటన చోటు-చేసుకుంది. సహ విద్యార్థి దాడి చేయడంతో 9వ తరగతి విద్యార్థి సుందరాడ కార్తీక్ కిందపడిపోయాడు. దీంతో అక్కడున్నవారు ఆ విద్యార్థిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే విద్యార్థి మృతిచెందినట్లు- తెలిపారు. ఈ ఘటనపై కార్తీక్ తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు. ఘర్షణకు గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు- చెప్పారు.

# చంద్రబాబు వయసుపై పేర్ని వ్యాఖ్యల దుమారం

**తీవ్ర అసహనంలో వైకాపా నేతలు**

**రాజకీయ దురుద్దేశ్యంతో కూడుకున్నవి**

**కుట్రలు చేసే కు సంస్కృతి వారిది**

**మాజీమంత్రి యనమల రామకృష్ణుడు విమర్శలు**

**అమరావతి,జూలై14(సమయజ్యోతి):**

సీఎం చంద్రబాబునాయుడపై పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యల వెనుక కుట్ర ఉందని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఆరోపించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం తాను అధికారంలోకి రాలేనని జగన్ ఆందోళనగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి , వైసీపీ నేతల వ్యాఖ్యలపై యనమల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు వయస్సు 76 సంవత్సరాలు అని.. ఆయన ఎన్ని రోజులు బతుకుతారని.. ఎన్ని రోజులు సీఎంగా కొనసాగుతారంటూ మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై యనమల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో జగన్, వైసీపీ నేతలు తీవ్ర అసహనంలో ఉన్నారని తెలుస్తోందని అన్నారు. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు చంద్రబాబు లేదా టీడీపీ నేతలపై వైసీపీ శ్రేణులు దాడులకు ప్రయత్నించే అవకాశం అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలలో జగన్ క్రూర రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అధికారం కోసం వైఎస్ కూడా తన హయాంలో హైదరాబాద్ పాతబస్తీలో కల్లోలం సృష్టించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతలు పీవీ నరసింహారావు, నేదురుమల్లి, విజయభాస్కర్ రెడ్డి వంటి వారిని వైఎస్ రాజకీయ వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. వైఎస్, జగన్ రాజకీయాల కోసం, అధికార పీఠం కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. తనపై ఉన్న 11 క్రిమినల్ కేసులతో జైలులో ఉన్న సమయంలో సహాయం చేసిన తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను కూడా జగన్ రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తల్లి, చెల్లిని కూడా రాజకీయంగా తొలగించాలన్న కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ జైలులో ఉన్న సమయంలో అతని కోసం కష్టపడినప్పటికీ వారికి వ్యతిరేకంగా తన స్వప్రయోజనాల కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని యనమల రామకృష్ణుడు దుయ్యబట్టారు. వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా



వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోందని యనమల మండిపడ్డారు.

# అశోకగజపతిరాజుకు చంద్రబాబు శుభాకాంక్షలు

**గవర్నర్‌గా నియమించినందుకు**

**రాష్ట్రపతి, ప్రధానిలకు కృతజ్ఞతలు**

**అమరావతి,జూలై14(సమయజ్యోతి):**



గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌గా తన విధుల నిర్వహణలో అశోక్ గజపతి రాజు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# కుట్రలు, కుతంత్రాలే వైకాపా ధ్యేయం

**అభివృద్ధి, సంక్షేమం మా లక్ష్యం**

**మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**ఒంగోలు,జూలై14(సమయజ్యోతి):**

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో మంత్రి డీబీవీ స్వామితో కలిసి పర్యటించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. 33/1 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. కుట్రలు, కుతంత్రాలే ధ్యేయంగా వైకాపా వ్యవహరిస్తోందని విమర్శించారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అన్నారు. ఇకపోతే పేర్ని వ్యాఖ్యలు దుర్మార్గమని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని,ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా విద్యుత్ కొరతను అధిగమించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మంత్రి డీబీవీ స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగితేనే జగన్ కుట్రలను ఛేదించగలమని చెప్పారు. అరాచకం-విధ్వంసంతో జగన్ చేసే కుట్రలను అభివృద్ధి-సంక్షేమంతో తిప్పికొడతామన్నారు.



# ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె

**సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్**


**గుంటూరు,జూలై14(సమయజ్యోతి):**

ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతి మాటలతో గందరగోళపరుస్తుందని వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమా మహేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం మంగళగిరి కార్పొరేషన్ ఎదుట గల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అనేక పర్యాయములు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. సమ్మె ప్రారంభించగానే పరిష్కరిస్తామని మాటలు చెప్పడం కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను బెదిరిస్తున్నారని, బెదిరిస్తే బెదిరిపోయే కార్మికులు కాదని ఆయన అన్నారు. బెదిరింపులు ఆపేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హయాంలో అనేకసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేసి, ధర్నాల రూపంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు 13 వేల రూపాయలతో ఎలా జీవనం కొనసాగిస్తారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరిలో కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లే కార్డులు పట్టు-కొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంగళగిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, మిద్ది సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని అక్కడనుండి మరల కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. కాగా ర్యాలీని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంఎ÷-లాయిస్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే సాంబశివరావు, ఎస్ నాగరాజు, పి రాము, కేదార్నాథ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశా నిస్పృహల్లో జగన్, వైకాపానేతలు అందుకే కారుకూతలు కూస్తున్నారు: దేవినేని

**విజయవాడ,జూలై14(సమయజ్యోతి):**

జగన్, వైసీపీ నేతలు తీవ్ర ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారని.. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు మండిపడ్డారు. ఈ మేరకు జగన్ మోహన్ రెడ్డిపై దేవినేని ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌మోన్ రెడ్డి, వైసీపీ నేతలకు ఏం పోయే కాలం వచ్చిందని దుయ్యబట్టారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అని ఆరోపించారు. అహంకారం, మదం, ఒళ్ళు బలుపుతో చంద్రబాబు నాయుడు వయస్సుపై, స్పీకర్ అయ్యన్న, కొల్లు రవీంద్రలపై పిచ్చికూతలు కూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలకు ప్రజల్లోకి వెళ్లే దమ్ము ధైర్యం లేక పార్టీ మీటింగ్‌లు, ప్రెస్‌మీట్‌లు పెట్టి పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. ఇటు-వంటి మాటలు మాట్లాడి జైల్లో పెడితే సానుభూతి పొందవచ్చు అని అనుకుంటు-న్నారన్నారు. ఇటు-వంటి వ్యాఖ్యలపై సంబంధిత శాఖల పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతిలో కొత్త బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- శుభసూచకమన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.



# తిరుపతి రైల్వే యార్డులో అగ్నిప్రమాదం

**హిసానర్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా దగ్ధం**

**తిరుపతి,జులై14(సమయజ్యోతి):**

రైల్వే స్టేషన్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డులో ఉన్న హిసార్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగి బోగీ పూర్తిగా కాలిపోయింది. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి వచ్చిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా తిరుపతికి చేరుకుంది. ప్రయాణికులను రైల్వే స్టేషన్‌లో దింపిన తర్వాత ట్రైన్ యార్డులోకి వచ్చింది. ఈ క్రమంలో ఇంజిన్ వెనుకపైపు ఉన్న బోగీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అక్కడ పక్కనే మరో ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగికి మంటలు వ్యాపించాయి.

# పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

**రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా**


**రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం**

**అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతికి కృషి**

**మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి**

**అమరావతి,జూలై14(సమయజ్యోతి):**

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు. ఇకపోతే గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి అనిత సచివలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని.. ప్రస్తుతం అరకు అంటే కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు- చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఈగల్ పేరును సూచించారు. ఈగల్ టీ-మ్ సభ్యులు సమర్థంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా టీ-మ్‌లు ఏర్పాటు- చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపాం అని హోంమంత్రి అనిత వివరించారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట



అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు. క్యాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్లు వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

**ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ**

**చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం**

**నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు**

**న్యూఢిల్లీ/అమరావతి,జులై14(సమయజ్యోతి):**

ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ-కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు.

# మామిడికాయల లారీ బోల్తా

**- తొమ్మిది మంది దుర్మరణం**

**- గటనపై చంద్రబాబు ధిగ్భ్రాంతి**

**అన్నమయ్య జిల్లా,జూలై14(సమయజ్యోతి):**

అన్నమయ్య జిల్లాలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బోల్తా పడి తొమ్మిది మంది మృతిచెందారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లాలోని రెడ్డిపల్లె చెరువుకట్టపై చోటుచేసుకుంది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి చెరవుకట్టపై బోల్తా పడింది. లారీ బోల్తా పడటంతో 10 మంది కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో వైద్యులు వారి పరిస్థితిని సమీక్షించి చికిత్స అందిస్తున్నారు. తొమ్మిదిమంది మృతుల్లో ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు సబ్బరత్న(45), చిట్టె-(25), గజ్జల లక్ష్మీదేవి (36), రాధ (39), వెంకట సుబ్బ(37) గజ్జల రమ(42), మణిచం(38), గజ్జల దర్గ(32), గజ్జల శీను(33) గుర్తించారు. మృతులు రైల్వేకోడూరు మండలం సెట్టిగుంట వాసులుగా గుర్తించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతం మొత్తం విషాదకరంగా మారింది. సమాచారం అందగానే ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డి చెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు- చేసుకుందని అధికారులు సీఎంచంద్రబాబుకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



# ద్రవిడ్ భారీ రికార్డ్ బద్దలు

## చరిత్ర సృష్టించిన శుభమన్ గిల్


ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదివరకే దాదాపు పది రికార్డులను తన ఖాతాలో వేసుకున్న గిల్ ఇంగ్లాండ్‌తో లార్డ్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మూడో టెస్టులో రాహుల్ ద్రావిడ్ రికార్డును అధిగమించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయడం ఛేజింగ్ లో భారత జట్టుపై ఒత్తిడిని పెంచింది. అయితే, ఈ ఇన్నింగ్స్ ద్వారా రాహుల్ ద్రవిడ్ 23 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డ్ మిస్టర్ డిపెండబుల్ ద్రావిడ్ పేరట ఉండేది. మూడో టెస్టులో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేసర్ బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. కీలకమైన ఈ ఇన్నింగ్స్ లో గిల్ కేవలం 6 పరుగులు చేశాడు. దీంతో ఈ టెస్ట్ సిరీస్‌లో గిల్ 607 పరుగులు చేశాడు. దాంతో ఇంగ్లాండ్‌లో ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రావిడ్ పేరిట ఉంది. ద్రావిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో జరిగిన 4 మ్యాచ్‌ల%ఖుఎ% 6 ఇన్నింగ్స్‌లలో మొత్తం 602 పరుగులు చేశాడు. ఇప్పుడు భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డుపై శుభ్‌మన్ గిల్ కన్నేశాడు. అతను టెస్ట్ సిరీస్ లో తరువాత మ్యాచ్ లలో ఇది సాధించవచ్చు. ఇంగ్లాండ్ పై టెస్ట్ సిరీస్ లో గ్రాహం గూచ్ పేరిట అత్యధిక పరుగుల రికార్డ్ ఉంది. గ్రాహం గూచ్ 1990లో 752 పరుగులు చేశాడు. గిల్ అతని రికార్డును బద్దలు కొట్టాలంటే తరువాత 4 ఇన్నింగ్స్‌లలో గిల్ 146 పరుగులు చేయాలి. గిల్ ఈ సిరీస్‌తో టెస్ట్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో అతను సెంచరీ చేశాడు. రెండో టెస్ట్‌లో అతను 430 పరుగులు (269o161) చేశాడు. ఓ టెస్టుల్లో ఒక భారత బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఇంగ్లాండ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. జో రూట్ సెంచరీతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేసింది. భారత్ నుంచి మొదటి ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ సెంచరీ చేయడంతో పాటు పంత్, జడేజాల హాఫ్ సెంచరీలతో ఇండియా కూడా 387 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో కేవలం 192 పరుగులకు ఆలౌట్ అయింది, నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ సైతం 4 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసింది. ఐదవ రోజున భారత్ విజయానికి 135 పరుగులు చేయాలి. మరోవైపు ఇంగ్లాండ్ నెగ్గాలంటే 6 వికెట్లు తీయాలి. కేఎల్ రాహుల్ 33 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. భారత్ ఆశలన్నీ అతడి మీదే ఉన్నాయి. పంత్ వేగంగా పరుగులు చేయడం జట్టుకు కలిసి రానుంది.



# కేఎల్ రాహుల్ ఔట్‌పై గవాస్కర్ తీవ్ర అసంతృప్తి

క్రికెట్ లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ అనేది అంపైర్ నిర్ణయాలపై స్పష్టతనిచ్చే ఒక ముఖ్యమైన సాధనంగా మారింది. అయితే, లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌ను అవుట్ చేసిన తీరుపై భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. మ్యాచ్‌లోని ఒక కీలక సందర్భంలో, కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్ బౌలర్ బంతికి ఎల్బీడబ్ల్యూగా అవుట్ అయ్యాడు. ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చినప్పటికీ, ఇంగ్లాండ్ జట్టు రివ్యూకు వెళ్లింది. డీఆర్ఎస్‌లో బంతి మిడిల్ స్టంప్‌ను తాకుతుందని చూపించడంతో రాహుల్‌ను అవుట్‌గా ప్రకటించారు. ఈ నిర్ణయంపై కామెంటరీ బాక్స్‌లో ఉన్న సునీల్ గవాస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీఆర్ఎస్‌లో బంతి ప్రయాణించిన తీరు, స్టంప్స్‌ను తాకిన వైనంపై ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. "ఆశ్చర్యంగా, ఈ బంతి అంతగా ఎగరలేదు. భారత బౌలర్లు బౌలింగ్ చేసినప్పుడు చాలాసార్లు సమీక్షలలో బంతి స్టంప్‌ల పైనుంచి వెళ్తున్నట్లు చూపించాయి" అని గవాస్కర్ వ్యాఖ్యానించాడు. "నేను ఈ టెక్నాలజీని ప్రశ్నిస్తున్నాను" అంటూ ఫైర్ అయ్యారు. ఆయన మాటల్లో డీఆర్ఎస్‌లోని "అంపైర్స్ కాల్" అనే నిబంధనపై కూడా అసంతృప్తి వ్యక్తమైంది. "అంపైర్స్ కాల్" అనేది ఫీల్డ్ అంపైర్ నిర్ణయానికి అనుకూలంగా ఉండే ఒక నియమం. ఇది కొన్నిసార్లు వివాదాలకు దారి తీస్తుంది. సునీల్ గవాస్కర్ డీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ పలు సందర్భాల్లో ఈ టెక్నాలజీపై ఆయన తన సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా, బ్యాటర్లు అవసరం లేకపోయినా డీఆర్ఎస్‌ను వినియోగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది అంతర్జాతీయ క్రికెట్. ఈ విషయం మీకు తెలియకపోవచ్చు.. స్కూల్ క్రికెట్ కాదు" అంటూ ఒకానొక సందర్భంలో వ్యాఖ్యానించారు. క్రికెట్‌లో నిర్ణయాలను మరింత ఖచ్చితంగా చేయడానికి డీఆర్ఎస్‌ను ప్రవేశపెట్టారు. అయితే, కొన్ని సందర్భాల్లో డీఆర్ఎస్ నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, బాల్ ట్రాకింగ్ టెక్నాలజీ, హాక్-ఐ వంటివి చూపించే ఫలితాలు కొన్నిసార్లు ప్రేక్షకులకు, ఆటగాళ్లకు, విశ్లేషకులకు కూడా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు డీఆర్ఎస్‌పై ప్రశ్నలు లేవనెత్తడం, ఈ టెక్నాలజీ విశ్వసనీయతపై పునరాలోచన చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. టెక్నాలజీని మెరుగుపరచడం, దానిలో పారదర్శకతను పెంచడం ద్వారా మాత్రమే దీనిపై పూర్తి నమ్మకాన్ని కల్పించగలరు. లేకపోతే, ఆటలో ఉత్కంఠతను పెంచే బదులు, వివాదాలను సృష్టించే సాధనంగానే డీఆర్ ఎస్ మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# సిరాజ్‌కు రూ. 2 లక్షల 25 వేల జరిమానా..!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) చర్యలు తీసుకుంది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్‌లో సిరాజ్.. ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచిత ప్రవర్తంచడాన్ని తప్పుబట్టిన ఐసీసీ.. రూల్స్ ప్రకారం అతని మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించడంతో పాటు ఓ డీమెరిట్ పాయింట్ కేటాయించింది. నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత సిరాజ్ ఆగ్రహంగా సంబరాలు చేసుకున్నాడు. అతనిపైకి దూసుకెళ్లి కమాన్ అంటూ గట్టిగా అరిచాడు. ఈ క్రమంలో ఇద్దరి భుజాలు ఢీకొట్టుకున్నారు. సిరాజ్ చర్యను తప్పుబట్టిన అంపైర్లు.. ఆ సమయంలోనే అతన్ని మందలించారు. నాలుగో రోజు ఆట అనంతరం అంపైర్ల ఫిర్యాదుతో విచారణ జరిపిన మ్యాచ్ రిఫరీ నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నాడు. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5 ప్రకారం 'ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచితంగా ప్రవర్తించడం, అసభ్యకర భాషను ఉపయోగిం చడం, బ్యాటర్ ఔటై వెళ్తున్నప్పుడు దూకుడుగా వ్యవహరించడం అపరాధం' అని ఐసీసీ పేర్కొంది. మ్యాచ్ రిఫరీ ముందు సిరాజ్ తన తప్పిదాన్ని అంగీకరంచాడు. గత 24 నెలల్లో సిరాజ్ చేసిన రెండో తప్పిదమిది. ప్రస్తుతం అతను ఖాతాలో రెండు డీమెరిట్ పాయింట్స్ ఉన్నాయి. రెండేళ్ల కాలంలో ఆటగాడి ఖాతాలో 4 డీమెరిట్ పాయింట్స్ ఉంటే మ్యాచ్ నిషేధం ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది. సిరాజ్ ఖాతాలో మరో రెండు పాయింట్స్ చేరితే నిషేధం పడుతుంది. టెస్ట్‌ల్లో భారత ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజు కింద బీసీసీఐ రూ. 15 లక్షలు చెల్లిస్తోంది. ఇందులో రూ. 15 శాతం కోత అంటే రూ. 2.25 లక్షలు. అయితే ఇది భారత ఆటగాళ్లకు లెక్కే కాదని నెటిజన్లు, మాజీ క్రికెటర్లు అంటున్నారు.

# బాల్ షేపవుట్ పై నేనేం వ్యాఖ్యానించలేను

## భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా

తాజా ఇంగ్లాండ్ పర్యటనలో ఒక ఇష్యూ అటు ఇండియాను, ఇటు ఇంగ్లాండ్ ను ఇబ్బంది పెడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆట మధ్యలోనే బాల్ పాడవడం, దాన్ని మార్చడం కోసం అంపైర్లతో చర్చించడం ఇరుజట్ల ఆటగాళ్లు రెగ్యులర్ గా చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలా పరిస్థితి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ముఖ్యంగా కొత్త బంతి కూడా పది ఓవర్లు వేసిన తర్వాత కూడా షేప్ ఔట్ అయిపోవడం, అంపైర్ల తమ దగ్గరున్న పరికరాల ద్వారా దాన్ని పరీక్షించడం నిత్య కృత్యంగా అవుతోంది. తాజాగా దీనిపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా వ్యాఖ్యానించాడు. బంతి ఇలా తరచూ షేపవుట్ అవడంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. అయితే తెలివిగా దీనిపై నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా, బంతి షేపౌట్ కావడంపై మాత్రం చురకలు అంటించాడు. బంతి ఇలా తరచూ ఇబ్బంది పెడుతుందని చెప్పి, ఐసీసీ ఆగ్రహానికి గురికానని బుమ్రా చెప్పుకొచ్చాడు. తాను చాలా కష్టపడి, బౌలింగ్ చేస్తున్నానని, ఇలా బంతి షేపౌట్ పై వ్యాఖ్యలు చేసి, మ్యాచ్ ఫీజులో కోత విధించుకోవడం తనకిష్టం లేదని వ్యాఖ్యానించాడు. అయితే బంతి రూపురేఖల వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినా కూడా అలాగే బౌలింగ్ చేస్తున్నట్లు తెలిపాడు. ముఖ్యంగా కొన్ని సార్లు అంపైర్లను సంప్రదిస్తే వేరే బంతి ఇస్తున్నారని, మరికొన్నిసార్లు మాత్రం.. కొత్త బంతి లభించడం లేదని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా బంతి మార్పు తన చేతిలో లేదని, తను మాత్రం మంచి బౌలింగ్ తో ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఇక మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో తను రెండు వికెట్లు తీయడం వెనక బుమ్రా కృషి ఉందని తెలుగు కుర్రాడు నితీష్ రెడ్డి వ్యాఖ్యానించగా, దాన్ని సున్నితంగా బుమ్రా తోసి పుచ్చాడు. తాను దీనిపై ఏం సలహాలు ఇవ్వలేదని, ఇప్పటి యువతరం కుర్రాళ్లు చాలా ఉత్సాహంగా అన్నీ నేర్చుకుంటున్నారని ప్రశంసించాడు. నిజానికి తనంతట తానుగా మధ్యలోకి వెళ్లి ఎవరికీ సలహాలు ఇవ్వబోనని, ఎందుకంటే తన బౌలింగ్ శైలి, లైన్ అండ్ లెంగ్త్ డిఫరెంట్ గా ఉంటాయని చెప్పుకొచ్చాడు. అయితే ఎవరైనా సాయం కోసం మాత్రమే కచ్చితంగా హెల్ప్ చేస్తానని, వాళ్లను గైడ్ చేసేందుకు సదా సిద్ధంగా ఉంటానని చెప్పుకొచ్చాడు. ఇక రెండో రోజు కూడా రెండసార్లు ఇండియా కెప్టెన్ శుభమాన్ గిల్ అంపైర్లతో వాదనకు దిగాడు. మరోవైపు ఇంగ్లాండ్ కూడా బంతి షేపవుట్ కావడంపై అంపైర్లతో చర్చలు చేశారు. బంతి త్వరగా పాడవడంపై పలువురు మాజీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మూడో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగా, ఇండియా కూడా సరిగ్గా అదే స్కోరుకు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసేసరికి ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో 2/0 చేసింది.

# హ్యారీ బ్రూక్ కవ్వింపులు!



టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిపై ఇంగ్లండ్ ఆటగాళ్లు మూకుమ్మడిగా మాటల దాడి చేశారు. అతని ఏకాగ్రత దెబ్బతినేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో విసిగించారు. 'నీ స్థాయి ఏంటో తెలుసా?'అని కవ్వింపులకు దిగారు. ముఖ్యంగా హ్యారీ బ్రూక్.. నితీష్ కుమార్ రెడ్డిన అన్న మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. నితీష్ మాత్రం వాటికి స్పందించకుండా తన బ్యాటింగ్‌ను కొనసాగించే ప్రయత్నం చేశాడు. కానీ లంచ్ బ్రేక్ ముందు క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి ముంగిట నిలిచింది. 58/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. పిచ్ నుంచి లభించిన సహకారాన్ని అందిపుచ్చుకున్న ఇంగ్లండ్ బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు తీసారు. జట్టును ఆదుకుంటాడని భావించిన రిషభ్ పంత్‌ను జోఫ్రా ఆర్చర్ క్లీన్ బౌల్డ్ చేయగా.. క్రీజులో సెట్ అయిన కేఎల్ రాహుల్‌ను బెన్ స్టోక్స్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్(0)ను ఆర్చర్ అద్భుతమైన రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 80 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో రవీంద్ర జడేజాతో కలిసి నితీష్ కుమార్ రెడ్డి ఆచితూచి ఆడారు. ఈ ఇద్దరూ ఆచితూచి ఆడి ఇంగ్లండ్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. దాంతో సహనం కోల్పోయిన ఇంగ్లండ్ ఆటగాళ్లు నోటికి పనిచెప్పారు. ఓవైపు నితీష్ కుమార్ రెడ్డితో పాటు మరోవైపు రవీంద్ర జడేజాతో వాగ్వాదానికి దిగారు. వారి ఏకాగ్రతను దెబ్బతీసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే నితీష్ కుమార్ రెడ్డికి చేరువగా వచ్చిన హ్యారీ బ్రూక్.. అతన్ని తక్కువగా చేస్తూ మాట్లాడాడు. ' సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఉన్నప్పుడు నీ నోటి నుంచి ఒక్క మాట కూడా వచ్చేది కాదు. నీ గురించి నువ్వేం అనుకుంటున్నావ్'అని అన్నాడు. ఈ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. మరోవైపు బ్రైడన్ కార్స్, జడేజా మధ్య కూడా వాగ్వాదం చోటు చేసుకుంది. పరుగు తీసే క్రమంలో బ్రైడన్ కార్స్‌కు జడేజా తాకగా.. అతను నోటికి పనిచెప్పాడు. జడేజా కూడా ధీటుగా బదులివ్వడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. బెన్ స్టోక్స్ జోక్యం చేసుకొని ఇద్దరి ఆటగాళ్లను విడదీసాడు. లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 8 వికెట్లకు 112 పరుగులు చేసింది.

# విడాకులు తీసుకుంటున్న సైనా నెహ్వాల్



మరో స్టార్ సెలబ్రిటీ కపుల్ విడాకులు తీసుకుంటోంది. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్,పారుపల్లి కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. కశ్యప్, తాను విడాకులు తీసుకుంటున్నామని సైనా నెహ్వాల్ తన సోషల్ మీడియాలో ఈ విషయాన్ని తెలియజేశారు. బ్యాడ్మింటన్ కోర్టులో వీరిద్దరి ప్రేమ కథ ప్రారంభమైంది. వీరిద్దరూ హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో కలిసి శిక్షణ పొందారు. అకాడమీలో మొదలైన వీరి పరిచయం స్నేహంగా మారింది. అది ప్రేమగా మారి పెళ్లిపీటలెక్కింది. తమవిడాకుల ప్రకటనతో అభిమానులకు సైనా, కశ్యప్ షాకిచ్చారు. బ్యాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక నోట్ షేర్ చేశారు. "జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు దారుల్లో నడిపిస్తుంది. చాలా ఆలోచించిన తరువాత నేను, నా భర్త పారుపల్లి కశ్యప్ విడిపోవాలని నిర్ణయం తీసుకున్నాం. మేము ఒకరికొకరు పరస్పరం మానసిక ప్రశాంతతతో పాటు ఎంతో అభివృద్ధి చెందాలని, ఆరోగ్యకరమైన జీవితంకలగాలని ఆకాంక్షిస్తున్నాం. ఇప్పటివరకూ ఉన్న చిరస్మరణీయ క్షణాలకుగానూ కృతజ్ఞతలు. మంచిభవిష్యత్తు ఉండాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ' సైనా పోస్ట్ చేశారు. ఈ కీలక సమయంలో మమ్మల్ని అర్థం చేసుకోవాలని, మా ప్రైవసీకి భంగం కలిగించకుండా ఉండాలని సైనా నెహ్వాల్ కోరారు. సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ లు డిసెంబర్ 14, 2018 న ఘనంగా వివాహం చేసుకున్నారు. హర్యానాలోని హిసార్‌లో జన్మించిన సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ కంటే 3 సంవత్సరాలు చిన్నది. పెళ్లి సమయంలో పారుపల్లి కశ్యప్ వయసు 31 సంవత్సరాలు, కాగా సైనా నెహ్వాల్‌కు 28 ఏళ్లు. పెళ్లి తరువాత సైనా రాజకీయాల్లోకి కూడా ప్రవేశించింది. ఆమె 2020లో బీజేపీ పార్టీలో చేరడం తెలిసిందే. సైనా నెహ్వాల్ 15 సంవత్సరాల వయస్సులో 2005లో ఆసియా టోర్నమెంట్‌ను గెలుచుకుంది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో ఆమె బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించింది. ఇది ఒలింపిక్స్‌లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన. సైనా నెహ్వాల్ తన కెరీర్‌లో ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్‌లో 3 స్వర్ణ పతకాలు గెలుచుకోగా..ఇందులో 2 మహిళల సింగిల్స్, ఒకటి మిక్స్‌డ్ డబుల్స్‌లో సాధించింది. 2015లో, సైనా నెహ్వాల్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్‌లో నెంబర్ వన్ స్థానాన్ని పొందిన మొదటి భారతీయ మహిళా

## హనీతో మళ్లీ మొదలైన

# ప్రయాణం - నవీన్ చంద్ర



'అందాల రాక్షసి' తో తెలుగు తెరకు పరిచయం అయిన టాలెంటెడ్ హీరో నవీన్ చంద్ర. తన నటనతో మెప్పించినప్పటికీ, కమర్షియల్ హిట్లు-మాత్రం కొంత కాలంగా దక్కడం లేదు. అయినా కూడా, ఆయన వినూత్న కథలను ఎంచుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. వరుస పెట్టి త్రిల్లింగ్ చిత్రాలతో అలరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా, సైకలాజికల్ థ్రిల్లర్ 'హనీ' సినిమా ద్వారా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే నవీన్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అవుతుంది. మా ప్రయాణం త్వరలో ప్రారంభం..' అంటూ ఓ ఎమోషనల్ ట్వీట్ చేశారు. దీంతో కొంతమంది నెటిజన్లు అతను కొత్తగా ప్రేమలో పడ్డ డేమోనని అనుకున్నారు. కానీ తీరా విషయం తెలిసి నవీన్ కొత్త సినిమా ప్రమోషన్ మట్టేనని తెలిసి కొంతమంది నిరాశ కూడా వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 'పలాస 1978' తో విమర్శకుల ప్రశంసలు పొందిన కరుణ కుమార్, ఈసారి భావోద్వేగాలు, మానసిక సంఘర్షణ మధ్య నడిచే గాఢమైన కథతో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, రవి పీతలతో కలిసి శేఖర్ స్టూడియో బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. సంగీతం అజయ్ అరసాడ అందించగా, దివ్య పిళ్ళై, దివి వడ్లమణి, రాజా రవీంద్ర, కళ్యాణి మాలిక్, బేబీ జయని తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు- నవీన్ అధికారికంగా ప్రకటించారు.

## సినిమా వదిలేస్తానని

# ఏడ్చేశా


## - నటి ఇలియానా



'దేవదాసు' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయిన ఇలియానా బ్యూటీ- తన అందంతో , నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాంతో ఈ మూవీ తర్వాత నుంచి ఈమెకు అదిరిపోయే రేంజ్ క్రేజీ సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. కానీ ఇండస్ట్రీలో హీరోయిన్ ల కెరీర్ గురించి తెలియంది కాదు.. అవకాశాలు వచ్చినట్లే వచ్చి ఆగిపోతాయి. ఇలియాన విషయంలో కూడా ఇదే జరిగింది. దీంతో ఈ అమ్మడు బాలీవుడ్ లోకి ఎంట్రీ- ఇచ్చి అక్కడ కూడా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రజంట్ ఇండస్ట్రీకి దూరంగా ఉండి.. తల్లి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇలియానా సినీ ప్రయాణంలో ఒక కీలక మలుపు గురించి పంచుకుంది.. సినీ రంగం బాహ్యంగా గ్లామరస్‌గా కనిపించినా, వాస్తవానికి చాలా ఒత్తిడులు, భావోద్వేగాలతో కూడి ఉంటుంది. ముఖ్యంగా 'దేవదాసు' సినిమా -టైమ్‌లో ఎదుర్కొన్న కష్టం ఎప్పటకి మర్చిపోలేను. ఫస్ట్ సినిమా కావడం వల్ల, సెట్స్‌లో కొత్త వాతావరణం, భాష, వర్క్ కల్చర్ వల్ల ఒత్తిడి ఎక్కువయ్యింది. దీంతో మా అమ్మకి ఫోన్ చేసి 'సినిమా వదిలేస్తానని' ఏడ్చిన.. ఆ సమయంలో తల్లి ధైర్యం చెప్పడం వల్లే ఆమె ఆ సినిమాను పూర్తి చేయగలిగాను. ఈ సంఘటన నా జీవితాన్ని మార్చేసింది. అదే సినిమా నన్ను స్టార్ గా నిలిపింది.ఒత్తిడిలోనూ ధైర్యంగా ముందుకెళ్లడం ఎంత అవసరమో,మన కుటు-ంబ సభ్యుల మద్దతు కూడా అంతే ముఖ్యం' అని చెప్పకొచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# అలనాటి నటి బిజ సరోజాదేవి కన్నుమూత

## తెలుగులో అగ్రహీరోలతో నటించిన సరోజ



మరో తార రాలిపోయింది. ఒక్కరోజు తేడాతో కోట జ్ఞాపకాలను మరువకుండానే నటి బి. సరోజాదేవి కన్నుమూశారు. సీనియర్ నటి, పద్మభూషణ్ గ్రహీత బి.సరోజాదేవి (87) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సోమవారం ఉదయం ఆమె తుదిశ్వాస విడిచారు. తెలుగు, కన్నడ, తమిళ సినిమాల్లో సరోజాదేవి ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్‌ల వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. 1938లో కర్ణాటకలో జన్మించిన సరోజాదేవి 13 ఏళ్ల వయసులోనే చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు. 200కు పైగా సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ, కన్నడ సినిమాలతో అభిమానులను సొంతం చేసుకొన్నారు. 1955లో 'మహాకవి కాళిదాస' అనే కన్నడ సినిమాతో చిత్రసీమలోకి అడుగుపెట్టారు సరోజాదేవి. 'పెళ్లిసందడి' (1959)లో తెలుగులో అవకాశం వచ్చింది. దీనికంటే ముందు పాండురంగ మహత్యం, భూకైలాస్ ముందుగా విడుదలై గుర్తింపునిచ్చాయి. సీతారామ కల్యాణం (1961), జగదేకవీరుని కథ (1961), శ్రీకష్ణార్జున యుద్ధం (1963), దాగుడు మూతలు (1964), ఆత్మబలం (1964), శకుంతల (1966), దానవీర శూర కర్ణ (1978), అల్లుడు దిద్దిన కాపురం (1991) వంటి పలు తెలుగు సినిమాల్లో నటించారు. 1955 నుంచి 1984 మధ్య 29 ఏళ్ల పాటు- వరుసగా 161 సినిమాల్లో లీడ్‌రోల్‌లో నటించిన ఏకైక నటిగా సరోజాదేవి చరిత్ర సృష్టించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను ప్రభుత్వం ఆమెను 1969లో పద్మశ్రీతో, 1992లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

# ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## కన్నప్ప బ్యూటీ నటి ప్రీతి ముకుందన్



ఇటీవల వచ్చిన 'కన్నప్ప'తో ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు నటి ప్రీతి ముకుందన్. ఆ సినిమాలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ కీలకపాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఆయనతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ప్రీతి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్ అని అన్నారు.కన్నప్ప లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అనుకోకుండా అవకాశం వచ్చింది. కొన్నిసార్లు మన ప్రమేయం లేకుండా ఇలాంటి పెద్ద సినిమాలు మనల్ని వెతుక్కుంటూ వస్తాయి. సవాలుగా ఉండే పాత్రలంటే నాకు ఇష్టం. అవి కష్టంగా ఉన్నప్పటికీ గుర్తింపు తెస్తాయి. అలాంటి పాత్రలు ఉంటే ఆడిషన్ ఇవ్వడానికి సిద్ధమే. కన్నప్పలో ప్రభాస్‌తో (సశశిరశ) కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ పాజిటివిటీ- ఉంటు-ంది. ఆయన ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా స్పష్టంగా కనిపించింది. నిజ జీవితంలోనూ ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్. ఆయన పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ సాధారణంగా ఉంటారు. ఎవరినీ చిన్నచూపు చూడరు. సెట్‌లో అందరినీ గౌరవిస్తారు' అని ప్రీతి ముకుందన్ చెప్పారు. మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప'లో ప్రభాస్ రుద్ర అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు.

## అగ్ర కథానాయికా వెలుగొందిన

# సరోజాదేవి

## ఎన్టీఆర్, ఏఎన్నార్ సరసన ఎన్నో సినిమాలు



అనుకోకుండా సినిమాల్లోకి వచ్చి అగ్ర కథానాయికగా ఎదిగారు సీనియర్ నటి బి.సరోజా దేవి. 13 ఏళ్ల వయసులోనే చిత్రసీమకి వచ్చి వందల సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 29 ఏళ్ల పాటు-వరుసగా 161 సినిమాల్లో హీరోయిన్‌గా నటించి చరిత్ర సృష్టించారు. 87 ఏళ్ల వయసులో ఆమె తుదిశ్వాస విడిచారు. ఒక్క గాసిప్ కూడా లేకుండా కెరీర్ మొత్తం గడవడం తన అదృష్టమని ఆమె గతంలో తెలిపారు. తన కెరీర్ గురించి సరోజాదేవి పలు ఇంటర్వ్యూల్లో పంచుకున్నారు.తానెప్పుడూ ఇండస్ట్రీలోకి రావాలని సరోజాదేవి అనుకోలేదు. ఓ కార్యక్రమంలో కన్నడ నిర్మాత కన్నప్ప భాగవతార్ ఆమెను చూసి కన్నడ సినిమాలో అవకాశమిచ్చారు. ఆ తర్వాత వరుసగా తెలుగు సినిమాల్లోనూ అవకాశాలు వచ్చాయి. ఎన్టీఆర్ సరోజను స్వయంగా తెలుగులోకి నటించేలా చేశారు. అయితే ఆమెకు నటనపై ఆసక్తి లేదని ఓ సందర్భంలో సరోజాదేవి చెప్పారు. అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే పరిశ్రమకి వచ్చినట్లు- చెప్పారు. ఆ తర్వాత భర్త శ్రీహర్ష కూడా పూర్తి సహకారం అందించారని తెలిపారు. ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఒక్క గాసిప్ కూడా లేకుండా జీవితం గడవడం తన అదృష్టమని చెప్పారు. ఎవరూ తనపై కట్టుకథలు అల్లకపోవడం తాను చేసుకున్న పుణ్యమని అన్నారు. సరోజాదేవి చిన్నప్పుడు సన్యాసులను చూసి వారిలా తాను కూడా పెద్దయ్యాక సన్యాసినిగా మారాలని అనుకున్నారట. పేదలకు సేవ చేయాలని అనుకున్నట్లు చెప్పారు. కానీ, సినిమాల పుణ్యమాని మద్రాసుకు వచ్చేసినట్లు- చెప్పారు. వరుస సినిమాల్లో అవకాశాలు రావడంతో తన జాతకం మారిపోయిందన్నారు. కాళిదాసు అనే కన్నడ సినిమాలో మొదట అవకాశం వచ్చింది. ఆ తర్వాత తెలుగులో సీనియర్ ఎన్టీఆర్ నిర్మాతగా వ్యవహరించిన 'పాండురంగ మహత్యం'లో నటించాను. ఎన్టీఆర్ అంటే నాకెంతో భయం. ఆయన ముందు డైలాగు చెప్పడానికి కూడా భయపడేదాన్ని. ఆయనే నాకు తెలుగు నేర్పారు. ఎంతో ధైర్యాన్నిచ్చారు. అలాగే ఏయన్నార్ కాంబినేషన్‌లో 'ఆత్మబలం' సినిమాలోని 'చిటపట చినుకులు పడుతూ ఉంటే..' పాట నాకెంతో ఇష్టం. టీవీలో ఎప్పుడొచ్చినా చూస్తాను. ఈ సినిమాలో నా పాత్ర కంటే జగ్గయ్య పాత్ర ఎంతో కష్టమైనది. ఇదే సినిమాలో ఆయన నటించిన ఎక్కడికి పోతావు చిన్నవాడ పాట కూడా నాకు ఇష్టం. అందరూ నా మాటలు చాలా ముద్దుగా ఉంటాయని అంటారు. నేను సహజంగా మాట్లాడినా అలానే అనిపిస్తుంది. అదంతా ప్రేక్షకుల అభిమానం' అని తన కెరీర్ ప్రారంభ రోజులను, సినిమాలను గుర్తుచేసుకున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685